


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 286 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు శుక్రవారం 19 జూన్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :286 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE FRI 19 JUNE 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur






## తీర ప్రాంతాల్లో హరిత వలయాలు..

### 'కోస్తా గ్రీన్ బెల్ట్'పై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక సమీక్ష

- అటవీ, పర్యాటక ఉన్నతాధికారులతో పవన్ సమీక్షా సమావేశం
- గ్రీన్ జోన్స్ ఏర్పాటు చేయడం ద్వారా సముద్రపు కోతను అడ్డుకోవచ్చన్న పవన్
- స్థానిక ప్రజలను కూడా భాగస్వాములను చేయాలని సూచన

- మిగతా 2లో



## గాదె సాయికృష్ణ ఘటనపై సీబీఐ ఎంక్వైరీ జరగాలి

పెన్ పవర్ డెస్క్:ఏపీలోని విజయవాడలో గాదె సాయికృష్ణ అనే యువకుడి లాకప్ డెత్ దుమారం రేపి న సంగతి తెలిసిందే. ఈ ఘటనలో పోలీసు ల తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ క్రమంలో గురువారం ( జూన్ 18 ) వైసీపీ అధినేత జగన్ గాదె సాయికృష్ణ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు జగన్. గాదె సాయి కృష్ణ ఘటనపై సీబీఐ ఎంక్వైరీ జరగాలని

- మిగతా 2లో

## తిరుపతికి మరో ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ..


## మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఎంవోయూ

- తిరుపతిలో జేఎస్ఎస్ మహావిద్యాపీఠం ఆఫ్-క్యాంపస్ ఏర్పాటు
- మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం
- 74 కోర్సులతో 10 వేల మందికి పైగా విద్యార్థులకు ఉన్నత విద్య
- ప్రాజెక్టు ద్వారా 20 వేలకు పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన
- ప్రతిష్ఠాత్మక నాక్ ఏంం గుర్తింపు పొందిన జేఎస్ఎస్ విద్యాసంస్థ

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో నూతనంగా కొలువుదీరిన ప్రజాప్రభుత్వంలో విద్యా రంగం అభివృద్ధికి కీలక అడుగు పడింది. ఆధ్యాత్మిక నగరమైన తిరుపతికి మరో ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ రానుంది. మైసూరు కేంద్రంగా పనిచేస్తున్న జగద్గురు శ్రీ శివరాత్రీశ్వర (జేఎస్ఎస్) మహావిద్యాపీఠం, తమ ఆఫ్-క్యాంపస్‌ను తిరుపతిలో

- మిగతా 2లో





## అనాథ పిల్లలకూ 'తల్లికి వందనం'

## మంత్రి నారా లోకేశ్ కీలక ఆదేశాలు

- పీఎంశ్రీ నిధుల వినియోగంలో దేశంలోనే ఏపీకి అగ్రస్థానం
- కేజీబీవీ హాస్టళ్లలో విద్యార్థినులందరికీ బంక్ బెడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశం
- అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లలో తెలుగు అకాడమీ పుస్తకాల విక్రయానికి నిర్ణయం
- చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచన

పెన్ పవర్ డెస్క్:రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుడుతూ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎంశ్రీ పథకం నిధుల వినియోగంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ప్రథమ స్థానంలో నిలవడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో

- మిగతా 2లో

## విప్ జారీ చేసినా ఫలితం లేదు.. ఉద్ధవ్‌కు షాక్ ఇచ్చిన ఎంపీలు!

- 9 మంది ఎంపీల్లో ముగ్గురే సమావేశానికి హాజరు
- ఢిల్లీలో నిర్వహించిన కీలక భేటీకి ఆరుగురు ఎంపీల గైర్హాజరు
- గైర్హాజరైన వారిపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంజయ్ రౌత్
- సమావేశానికి వచ్చిన వారే తమవాళ్లని వ్యాఖ్య
- మిగతావాళ్లు ద్రోహులంటూ విమర్శలు
- వారు ఏక్‌నాథ్ షిండే శివసేనలో చేరనున్నారని జోరుగా ప్రచారం

- మిగతా 2లో





## పెట్రో ధరల తగ్గింపుపై ఆశలు.. ఇప్పుడే కుదరదంటున్న కేంద్రం!

- తగ్గిన పశ్చిమాసియా ఉద్రిక్తతలు
- దీంతో దిగొచ్చిన ముడి చమురు ధరలు
- రిటైల్ ధరలూ తగ్గుతాయని ప్రజల ఆశాభావం
- వెంటనే సాధ్యం కాదన్న సురేశ్ గోపీ
- ముడి చమురు సరఫరాలో ఇంకా ఇబ్బందులు
- అవి సద్దుమణిగాకే ఇంధన ధరల్లో సవరణకు అవకాశం

పెన్ పవర్ డెస్క్:అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు తగ్గినంత మాత్రాన దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు వెంటనే తగ్గవని కేంద్ర పెట్రోలియం, సహజవాయు శాఖ సహాయ మంత్రి సురేశ్ గోపీ స్పష్టం చేశారు. ఇంధన ధరల నిర్ణయంలో ముడిచమురు

- మిగతా 2లో



## రైతు బీమా ఎగ్గొట్టే కుట్ర..

### 7,600 మృతుల కుటుంబాలకు బీమా డబ్బులు రాలేదు: జీవన్ రెడ్డి

- బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను కనుమరుగు చేయాలని చూస్తున్నారన్న జీవన్ రెడ్డి
- కాంగ్రెస్ నాయకులనే ప్రజలు కనుమరుగు చేస్తారని వ్యాఖ్య
- ఉన్న పథకాలను చెడగొట్టొద్దని హితవు

- మిగతా 2లో

## టెలిగ్రామ్ ఒక కొత్త డార్క్ వెబ్..

## సైబర్ క్రైమ్స్‌కు అడ్డా

### హైకోర్టుకు తెలిపిన కేంద్రం




పెన్ పవర్ డెస్క్:మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ టెలిగ్రామ్ ఒక 'కొత్త డార్క్ వెబ్'గా రూపాంతరం చెందిందని, సైబర్ నేరగాళ్లు, ఉగ్రవాదులు, పరీక్షల అక్రమాలకు పాల్పడే ముఠాలకు ఇది అడ్డాగా మారిందని కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ హైకోర్టుకు

- మిగతా 2లో

## పాకిస్థాన్‌లో అంతా ఐఎస్ఐ పెత్తనమే..

## చట్టసభ నిర్ణయాలను ప్రభావితం చేశారు

## పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్



- ఐఎస్ఐ గుప్పిట్లోనే పాక్ చట్ట సభలు నడిచాయన్న ఖవాజా ఆసిఫ్
- ఇమ్రాన్ ఖాన్ పాలనలోనే ఈ పరిస్థితి తలెత్తిందని వ్యాఖ్య
- ఏకంగా స్పీకర్ నివాసంలో అధికారిక సమావేశాల్లో పాల్గొనేవారని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:పాకిస్థాన్‌లో ప్రజాస్వామ్య పాలన అనేది కేవలం ఒక ప్రహసనమని.. అక్కడ తెరవెనుక అంతా సైన్యం, నిఘా సంస్థల మాటే నడుస్తుందని అంతర్జాతీయ సమాజం ఎప్పటి నుంచో చెబుతున్న పచ్చి నిజం. ఇప్పుడు అదే నిజాన్ని స్వయంగా ఆ దేశ రక్షణ మంత్రే పార్లమెంట్ వేదికగా అంగీకరించడం ప్రపంచవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. పాక్ నిఘా సంస్థ 'ఐఎస్ఐ' గుప్పిట్లోనే ఆ దేశ చట్ట సభలు నడిచాయంటూ

- మిగతా 2లో




# యూపీలో ఎన్డీయే సరికొత్త వ్యూహాలు

ఉత్తరప్రదేశ్ రాజకీయాల్లో సమాజ్ వాదీ పార్టీ ని లక్ష్యంగా చేసుకుని అధికార ఎన్డీయే కూటమి సరికొత్త వ్యూహాలకు తెరలేపింది. మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో పార్టీల ఎంపీలు చీలిపోయి ఎన్డీఏకు మద్దతు ప్రకటించడంతో యూపీలోనూ అదే తరహా రాజకీయాలు జరుగుతాయన్న చర్చ ప్రారంభమయింది. యోగి ఆదిత్యనాథ్ క్యాబినెట్‌లో మంత్రి, సుహెల్‌దేవ్ భారతీయ సమాజ్ పార్టీ అధినేత ఓం ప్రకాష్ రాజ్‌భర్ చేసిన సంచలన వ్యాఖ్యలు యూపీ రాజకీయాల్లో పెను తుఫానును సృష్టించాయి. సమాజ్ వాదీ పార్టీకి చెందిన దాదాపు 21 మంది లోక్‌సభ ఎంపీలు బీజేపీ వైపు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని, త్వరలోనే ఎస్పీలో భారీ చీలిక రాబోతోందని ఆయన ప్రకటించారు.యూపీ మంత్రి ఓం ప్రకాష్ రాజ్‌భర్ తన సోషల్ మీడియా వేదికగా ఎస్పీ అగ్రనేత రామ్ గోపాల్ యాదవ్, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ఒక రహస్య లేఖ సమర్పించారని ఆరోపించారు. యూపీని గతంలో కుదిపేసిన మైనింగ్ కుంభకోణం, గోమతి రివర్ ఫ్రంట్ స్కామ్‌ల మాస్టర్‌మైండ్ ఎవరో అందరికీ తెలుసని.. ఇప్పుడు ఆ కేసుల ఉచ్చు గట్టిగా బిగుస్తుండటంతో ఎస్పీ నేతల్లో ఆందోళన మొదలైందని ఆయన పేర్కొన్నారు. దర్యాప్తు సంస్థల భయంతో , నియోజకవర్గాల నిధుల కోసమే స మొత్తం సమాజ్ వాదీ పార్టీ బీజేపీలో చేరేందుకు లోపాయకారీగా లైన్ క్లియర్ చేసుకుంటోందని, అందులో భాగంగానే 21 మందికి పైగా ఎంపీలు టచ్‌లోకి వచ్చారని రాజ్‌భర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.మంత్రి రాజ్‌భర్ చేసిన ఈ మైండ్ గేమ్‌పై సమాజ్ వాదీ పార్టీ అధినేత, లోక్‌సభ ఎంపీ అఖిలేష్ యాదవ్ అత్యంత ఘాటుగా స్పందించారు. ఇవన్నీ కేవలం ఓటమి భయంతో బీజేపీ ఆడుతున్న చౌకబారు నాటకాలని కొట్టిపారేశారు. లోక్‌సభ ఎన్నికల్లో యూపీ ప్రజలు బీజేపీకి గట్టి బుద్ధి చెప్పారని, ఆ పరాజయాన్ని జీర్ణించుకోలేక ఇటువంటి మైండ్ గేమ్స్ ఆడుతున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం లోక్‌సభలో 37 స్థానాలతో మూడో అతిపెద్ద పార్టీగా అవతరించిన తమ పార్టీ ఎంతో పటిష్టంగా ఉందని, తమ పార్టీ ఎంపీలు ఎవరూ కూడా ప్రలోభాలకు లొంగే ప్రసక్తే లేదని అఖిలేష్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చీలిక వస్తుందంటూ జరుగుతున్న ప్రచారాన్ని అఖిలేష్ తిప్పికొడుతూ.. రాబోయే 2027 ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో తాము కాంగ్రెస్ పార్టీతో కలిసి ఉమ్మడిగానే పోటీ చేస్తామని స్పష్టం చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఏ విధంగానైతే మట్టికరిపించామో, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లోనూ అదే ఫార్ములాతో యోగి ప్రభుత్వాన్ని గద్దె దించుతామని పునరుద్ఘాటించారు. ప్రతిపక్షాల మధ్య విభేదాలు సృష్టించి మైలేజ్ పొందాలని చూస్తున్న బీజేపీ పప్పులు ఉమ్మడి యూపీలో ఉడకవని, అసలైన ప్రజా సమస్యలైన నిరుద్యోగం, ఆరోగ్య రంగా పతనంపై మాట్లాడకుండా అధికార పక్షం ఇలాంటి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని ఆరోపించారు. మహారాష్ట్రలో శివసేన కి చెందిన ఎంపీలు షిండే వర్గంలో విలీనం అయ్యారు. రాజ్‌భర్ చేసిన ఈ వ్యాఖ్యలు యూపీ రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతున్నాయి. లోక్‌సభలో మేజిక్ ఫిగర్ దాటినప్పటికీ, విపక్షాల బలాన్ని మరింత కుంగదీయాలనే వ్యూహంతో బీజేపీ ఆపరేషన్ లోటస్ ను దేశవ్యాప్తంగా విస్తరిస్తోందనే అనుమానాలు బలపడుతున్నాయి. అయితే, అఖిలేష్ యాదవ్ తన ఎంపీలు, కేడర్‌ను కాపాడుకుంటూ 2027 పోరుకు ఎలా సిద్ధం కాబోతున్నారనేది రాబోయే రోజుల్లో జాతీయ రాజకీయాల సరళిని శాసించనుంది

## తీర ప్రాంతాల్లో హరిత వలయాలు.. 'కోస్తా గ్రీన్ బెల్ట్'పై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక సమీక్ష

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం సరికొత్త వ్యూహాలతో స్పీడ్ పెంచింది. రాజధాని అమరావతి నిర్మాణంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సహజ వనరులను వాడుకుంటూ అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ నిరంతరం కసరత్తులు చేస్తున్నారు. ఇందులో భాగంగా... ఏపీకి ఉన్న సుదీర్ఘ తీర ప్రాంతాన్ని అటు టూరిజం పరంగా, ఇటు పర్యావరణ పరంగా అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ఒక ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళుతోంది.ఏపీ కోస్తా తీరాన్ని శరవేగంగా అభివృద్ధి చేయడమే కాకుండా, పర్యావరణ రక్షణ కోసం 'కోస్తా గ్రీన్ బెల్ట్'ను విస్తరించేందుకు డిప్యూటీ పవన్ కల్యాణ్ నడుం బిగించారు. ఇందులో భాగంగా ఈరోజు సచివాలయంలో అటవీ, పర్యావరణ శాఖ ఉన్నతాధికారులతో ఆయన ఒక కీలక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.తీర ప్రాంతాల్లో భారీగా మొక్కలు నాటి, హరిత వలయాలను (గ్రీన్ జోన్స్) ఏర్పాటు చేయడం ద్వారా సముద్రపు కోతను అడ్డుకోవచ్చని, తుపానుల తీవ్రతను తగ్గించవచ్చని పవన్ కల్యాణ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. దీనికోసం తక్షణమే ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఈ గ్రీన్ బెల్ట్ ప్రాజెక్ట్‌లో కేవలం ప్రభుత్వానిదే కాకుండా స్థానిక ప్రజలను కూడా భాగస్వామ్యం చేయాలని పవన్ కల్యాణ్ సూచించారు. తీర ప్రాంత గ్రామాల్లో సామాజిక అడవుల (రాశీఎఖుశ్రీ ఖీశీతీవర్‌తీఎ) పెంపకానికి ప్రత్యేక డ్రైవ్స్ నిర్వహించాలని, తద్వారా పర్యావరణానికి మేలు జరగడమే కాకుండా స్థానికులకు ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని అధికారులకు స్పష్టం చేశారు.

## టెలిగ్రామ్ ఒక కొత్త డార్క్ వెబ్.. సైబర్ క్రైమ్స్‌కు అడ్డా

- మొదటి పేజి తరువాయి

విన్నవించింది. నీట్-యూజీ 2026 రీ-టెస్ట్ నేపథ్యంలో టెలిగ్రామ్‌పై విధించిన తాత్కాలిక నిషేధాన్ని సమర్థిస్తూ ప్రభుత్వం ఈ మేరకు అఫిడవిట్ దాఖలు చేసింది.జూన్ 21న జరగనున్న నీట్ రీ-టెస్ట్‌ను పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది. గత మే 3న జరిగిన నీట్ పరీక్ష పేపర్ లీక్ కావడం దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపింది. ఈ ఘటనపై సీబీఐ విచారణకు ఆదేశించడంతో పాటు, పరీక్షను రద్దు చేసి పునర్నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో, 'నీట్ మాఫియా' వంటి టెలిగ్రామ్ ఛానెళ్ల ద్వారా మళ్లీ అక్రమాలు జరగకుండా నిరోధించేందుకే జూన్ 22 వరకు ఈ తాత్కాలిక నిషేధం విధించినట్లు కేంద్రం స్పష్టం చేసింది.టెలిగ్రామ్‌లోని ప్రైవసీ ఫీచర్లను ఆసరాగా చేసుకుని నేరగాళ్లు తమ ఫోన్ నంబర్లు, ఐడీలను గోప్యంగా ఉంచుతూ సులభంగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ప్రభుత్వం తన అఫిడవిట్‌లో ఆరోపించింది. చైల్డ్ పోర్నోగ్రఫీ, మాదకద్రవ్యాల సరఫరా, ఉగ్రవాద ప్రచారం, సైబర్ దాడులు, ఆర్థిక మోసాలు వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు టెలిగ్రామ్ వేదికగా మారిందని పేర్కొంది. మరోవైపు, ప్రభుత్వ నిర్ణయం భారతదేశంలోని సుమారు 150 మిలియన్ల వినియోగదారుల భావప్రకటనా స్వేచ్ఛను హరిస్తోందని ఆరోపిస్తూ టెలిగ్రామ్ సంస్థ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. కొందరు నేరగాళ్ల చర్యల వల్ల వినియోగదారులందరినీ శిక్షించడం సరికాదని వాదించింది. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం, టెలిగ్రామ్‌కు ఎటువంటి తక్షణ ఊరట కల్పించలేదు. నీట్ పరీక్ష పవిత్రతను కాపాడేందుకే ఈ తాత్కాలిక చర్యలు తీసుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం పునరుద్ఘాటించింది.

# బాదం పప్పు అవినీతి ఆరోపణల కలకలం..! ఏసీబీ దాడి తప్పించుకున్నారా..?

**బాదం పప్పు బాగోతాలు - ఎపిసోడ్ 21**

- ప్రైవేట్ సెటిల్‌మెంట్లు, కాల్ డేటా విచారణ..!
- బాదం పప్పు సర్వీస్ రికార్డులపై ఉన్నతాధికారుల దృష్టి
- రూరల్ అనుభవంతో ఆదాయ మార్గాలపై పట్టు..
- పట్టణ పోస్టింగ్ కోసం రాజకీయ పలుకుబడి వినియోగించారా..?
- రోజువారీ ప్రైవేట్ సెటిల్‌మెంట్లపై తీవ్ర ఆరోపణలు
- ఏసీబీ దాడి సమాచారం లీక్ అయ్యిందా..?
- కాల్ డేటా, మధ్యవర్తుల పాత్రపై విచారణ
- సర్వీస్ రికార్డుల పరిశీలనలో ఉన్నతాధికారులు

**తాడేపల్లిగూడెం ప్రాంతంలో విధులు నిర్వహించిన కాలంలో అక్రమ సెటిల్‌మెంట్లు, అవినీతి ఆస్తుల వ్యవహారాలపై ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసు అధికారిపై మళ్లీ చర్చ మొదలైంది. ఏసీబీ దాడి సమాచారం లీక్ కావడంతో కీలక చర్యలు నిలిచిపోయాయన్న ప్రచారం నేపథ్యంలో ఉన్నతాధికారుల పరిశీలన కొనసాగుతున్నట్లు సమాచారం.**

**ఎడిటర్ పెన్ పవర్, భీమవరం జూన్ 18:**




తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో గతంలో రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో సుమారు మూడు సంవత్సరాల పాటు విధులు నిర్వహించిన ఒక పోలీసు అధికారిపై ప్రస్తుతం తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానిక పరిస్థితులు, వివిధ ఆదాయ వనరులు, వివాదాల స్వభావంపై పూర్తిస్థాయి అవగాహన ఏర్పరుచుకున్న అనంతరం పట్టణ ప్రాంతంలో పోస్టింగ్ పొందేందుకు రాజకీయ ప్రభావాన్ని వినియోగించుకున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. స్థానికంగా ప్రభావశీల నాయకులతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని చెప్పుకుంటూ, స్టేషన్ వ్యవహారాలపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించారనే ఆరోపణలు వెలువడుతున్నాయి. పై అధికారుల సూచనలను పక్కనబెట్టి, సహచర అధికారులు మరియు సిబ్బందిపై ఒత్తిడి తీసుకొచ్చిన సందర్భాలు ఉన్నాయని పోలీసు వర్గాల్లో చర్చ జరుగుతోంది.అంతేకాకుండా, రోజుకు ఐదు నుంచి పది వరకు ప్రైవేట్ సెటిల్‌మెంట్లు నిర్వహించేవారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీలు, వ్యక్తిగత గొడవలు వంటి అనేక అంశాల్లో మధ్యవర్తిత్వం పేరిట భారీ మొత్తాలు వసూలు చేసినట్లు ప్రత్యర్థులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారాల ద్వారా కోట్ల రూపాయల విలువైన ఆస్తులు కూడబెట్టినట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది.ఇదే సమయంలో, సుమారు పది రోజుల ముందు జరగాల్సిన ఏసీబీ దాడి చివరి నిమిషంలో విఫలమైందన్న వార్తలు కూడా చర్చనీయాంశమయ్యాయి. దాడికి సంబంధించిన సమాచారం ముందుగానే లీక్ కావడంతో ముగ్గురు పోలీసు అధికారులు అప్రమత్తమై చర్యల నుంచి తప్పించుకున్నారని ప్రచారం జరుగుతోంది. ఆ సమయంలో దాడి విజయవంతమై ఉంటే సంబంధిత అధికారులపై సస్పెన్షన్ చర్యలు తీసుకునే పరిస్థితి వచ్చేదని

కొందరు అభిప్రాయపడుతున్నారు.ప్రస్తుతం ఈ వ్యవహారానికి సంబంధించిన కాల్ డేటా రికార్డులు, మధ్యవర్తులుగా వ్యవహరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మీడియా బ్రోకర్ల పాత్ర, ఆర్థిక లావాదేవీల వివరాలు తదితర అంశాలపై సమాచారం సేకరించే ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. వివిధ ఫిర్యాదులు, ఆరోపణలు,

స్థానికంగా ప్రచారంలో ఉన్న సమాచారాన్ని పరిశీలిస్తూ ఉన్నతాధికారులు పూర్తి నివేదిక కోరినట్లు సమాచారం.

మరోవైపు, సంబంధిత పోలీసు అధికారి సర్వీస్ రికార్డులు, గత బదిలీలు, షోకాజ్ నోటీసులు, ఫిర్యాదుల చరిత్ర వంటి అంశాలను జిల్లా స్థాయి ఉన్నతాధికారులు పరిశీలిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. ఆరోపణల నిజానిజాలు అధికారిక విచారణలో తేలాల్సి ఉన్నప్పటికీ, ఈ వ్యవహారం ప్రస్తుతం పోలీసు శాఖతో పాటు రాజకీయ వర్గాల్లో కూడా చర్చనీయాంశంగా మారింది.

## తిరుపతికి మరో ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ.. మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఎంవోయూ

- మొదటి పేజి తరువాయి

ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సమక్షంలో అమరావతిలో ఏపీ ఉన్నత విద్యామండలి, జేఎస్ఎస్ మధ్య అవగాహన ఒప్పందం (ఎంవోయూ) జరిగింది. ఈ ఒప్పంద పత్రాలపై ఏపీ ఉన్నత విద్యాశాఖ కమిషనర్ నారాయణ భరత్ గుప్తా, జేఎస్ఎస్ మహావిద్యాపీఠం టెక్నికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, జేఎస్ఎస్ ఏహెచ్ఈఆర్ ప్రో ఛాన్సలర్ డా.బి.సురేష్ సంతకాలు చేసి మార్చుకున్నారు.70 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన జేఎస్ఎస్ విద్యాసంస్థకు భారత్‌తో పాటు విదేశాల్లో 300కు పైగా విద్యాసంస్థలు ఉన్నాయి. మైసూరు కేంద్రంగా ఉన్న జేఎస్ఎస్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (జీూ ూఎజు=), నాక్ నుంచి ూం గుర్తింపు పొందిన డీమ్డ్ విశ్వవిద్యాలయం. ప్రతిష్ఠాత్మక ఎన్ఐఆర్ఎఫ్ 2025 ర్యాంకింగ్స్‌లో విశ్వవిద్యాలయాల విభాగంలో 21వ స్థానంలో, ఓవరాల్‌గా 38వ స్థానంలో నిలిచి తన నాణ్యతను చాటుకుంది.

**10 వేల మంది విద్యార్థులకు అవకాశం**

ప్రతిపాదిత తిరుపతి క్యాంపస్‌ను అత్యున్నత ప్రమాణాలతో తీర్చిదిద్దనున్నారు. ఇందులో ఐదు సమగ్ర విద్యా పాఠశాలలను ఏర్పాటు చేస్తారు. అడ్వాన్స్‌డ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీస్, లైఫ్ సైన్సెస్, బయోటెక్నాలజీ అండ్ బిహేవియరల్ సైన్సెస్, హెల్త్‌కేర్ అండ్ అలైడ్ సైన్సెస్, మేనేజ్‌మెంట్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ టూరిజం, లా, హ్యూమానిటీస్, పాలసీ అండ్ గవర్నెన్స్ విభాగాల్లో మొత్తం 74 కోర్సులు అందుబాటులోకి రానున్నాయి. క్యాంపస్ పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించాక, 10 వేల మందికి పైగా విద్యార్థులు ఇక్కడ విద్యనభ్యసించనున్నారు. వీటికి అదనంగా హెల్త్‌కేర్‌లో ఏఐ, సెమీకండక్టర్ అప్లికేషన్స్, హెల్త్ పాలసీ అండ్ గవర్నెన్స్, ఏరోస్పేస్ మెడిసిన్ వంటి ఆరు సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ కూడా నెలకొల్పనున్నారు.

**20 వేల ఉద్యోగాలు.. స్వర్ణాంధ్ర విజన్‌కు అనుగుణంగా..**

ఈ ఒప్పందం ప్రకారం, తిరుపతిలో క్యాంపస్ ఏర్పాటుకు అవసరమైన భూమి కేటాయింపు, చట్టబద్ధమైన అనుమతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం సింగిల్-విండో విధానాన్ని కల్పిస్తుంది. క్యాంపస్ నిర్మాణానికి అయ్యే మొత్తం వ్యయాన్ని జేఎస్ఎస్ మహావిద్యాపీఠమే భరిస్తుంది. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 20 వేలకు పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా. ఇది స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా రాష్ట్ర యువతకు గొప్ప అవకాశాలను అందిస్తుంది. ఈ కార్యక్రమంలో జేఎస్ఎస్ ఏహెచ్ఈఆర్ రిజిస్ట్రార్ డా.బి.మంజునాథ, డీన్(రీసెర్చ్) డా. ప్రశాంత్ ఎమ్ విశ్వనాథ్, కేపీఎంపీ అడ్వైజరీ సర్వీసెస్ అసోసియేట్ డైరెక్టర్ ఎస్.రాఘవన్ తదితరులు పాల్గొన్నారు.

## విప్ జారీ చేసినా ఫలితం లేదు.. ఉద్ధవ్‌కు షాక్ ఇచ్చిన ఎంపీలు!

ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన (యూబీటీ)లో తిరుగుబాటు ఊహాగానాలు మరింత బలపడ్డాయి. పార్టీ విప్ జారీ చేసినప్పటికీ ఢిల్లీలో గురువారం నిర్వహించిన కీలక సమావేశానికి 9 మంది లోక్‌సభ ఎంపీల్లో కేవలం ముగ్గురు మాత్రమే హాజరయ్యారు. దీంతో పార్టీ మరోసారి చీలిక దిశగా వెళుతోందన్న చర్చ రాజకీయ వర్గాల్లో జోరందుకుంది.

పార్టీ ఎంపీల కోసం ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి అరవింద్ సావంత్, అనిల్ దేశాయ్, రాజాభౌ వాజే మాత్రమే హాజరయ్యారు. మిగిలిన ఆరుగురు ఎంపీలు దూరంగా ఉండటం కలకలం రేపింది. ఈ పరిణామం ఏక్‌నాథ్ షిండే శివసేనలో చేరికపై వస్తున్న ప్రచారానికి మరింత బలం చేకూర్చింది. సమావేశానికి ముందు హాజరైన ఎంపీల పేర్లను ప్రత్యేకంగా నమోదు చేశారు. ఈ సందర్భంగా స్పందించిన సంజయ్ రౌత్ గైర్హాజరైన ఎంపీలపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సమావేశానికి వచ్చిన వారే తమవాళ్లని, రాని వాళ్లు ద్రోహులని మండిపడ్డారు.పార్టీని చీల్చేందుకు ప్రయత్నిస్తున్నవారిపై కూడా రౌత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. డబ్బు, కేంద్ర దర్యాప్తు సంస్థల బెదిరింపులతో తమను భయపెట్టలేరని వ్యాఖ్యానించారు. అవసరమైతే మళ్లీ జైలుకు వెళ్లేందుకూ సిద్ధమేనని చెప్పారు. ఆరుగురు ఎంపీల మద్దతుతో ప్రత్యేక గ్రూప్‌గా గుర్తింపు కోరుతూ తిరుగుబాటు ఎంపీలు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను సంప్రదించినట్లు బుధవారం వార్తలు వెలువడ్డాయి. పార్టీ ఫిరాయింపుల చట్టం ప్రకారం ప్రత్యేక గ్రూప్‌గా గుర్తింపు పొందాలంటే మూడొంతుల మద్దతు అవసరం. ప్రస్తుతం గైర్హాజరైన ఎంపీల సంఖ్య కూడా ఆ స్థాయిలో ఉండటం రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది.

అయితే ఇప్పటివరకు ఆయా ఎంపీల నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. మరోవైపు ఈ వ్యవహారంపై ఏక్‌నాథ్ షిండే కూడా మౌనం పాటిస్తున్నారు. దీంతో మహారాష్ట్ర రాజకీయాల్లో తదుపరి పరిణామాలపై ఆసక్తి నెలకొంది.

## పెట్రో ధరల తగ్గింపుపై ఆశలు.. ఇప్పుడే కుదరదంటున్న కేంద్రం!

- మొదటి పేజి తరువాయి

ధరలతో పాటు రవాణా, సరఫరా, మార్కెట్ పరిస్థితుల వంటి అంశాలు ప్రభావం చూపుతాయని తెలిపారు.తక్కువ ధరకు కొనుగోలు చేసిన ముడిచమురు భారత్‌కు చేరేందుకు సమయం పడుతుందని సురేశ్ గోపీ చెప్పారు. ముఖ్యంగా హర్మూజ్ జలసంధి మార్గంలో నౌకల రద్దీ ఎక్కువగా ఉండటంతో సరఫరా ప్రక్రియ సాధారణ స్థితికి రావాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అందువల్ల అంతర్జాతీయ ధరలు తగ్గిన వెంటనే దేశీయ ఇంధన ధరలను తగ్గించడం సాధ్యం కాదన్నారు.పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా ఇటీవల గ్లోబల్ ఇంధన మార్కెట్లలో తీవ్ర ఒడుదొడుకులు చోటుచేసుకున్నాయని మంత్రి తెలిపారు. ముడిచమురు ధరల పెరుగుదల ప్రభావం పూర్తిగా వినియోగదారులపై పడకుండా కేంద్ర ప్రభుత్వం గణనీయమైన భారం భరించిందన్నారు. ఈ ప్రక్రియలో ప్రభుత్వానికి రూ.12 వేల కోట్ల మేర నష్టం వాటిల్లిందని చెప్పారు.ఇంధన ధరలు పెరిగిన సమయంలో రాష్ట్ర ప్రభుత్వాలు తమ పన్నులను తగ్గించి ఆదాయాన్ని వదులుకోలేదని మంత్రి వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం, చమురు మార్కెటింగ్ సంస్థలు కూడా ఆర్థికంగా నిలదొక్కుకోవాల్సిన అవసరం ఉందన్నారు.పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గే దిశగా దౌత్యపరమైన ప్రయత్నాలు ముందుకు సాగడంతో అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు తగ్గుముఖం పట్టాయి. బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 78 డాలర్లకు చేరగా డబ్ల్యూటీఐ క్రూడ్ ధర 75 డాలర్ల స్థాయికి దిగివచ్చింది. అయితే ఈ తగ్గుదల ప్రభావం దేశీయ ఇంధన ధరలపై కనిపించాలంటే మరికొంత సమయం పట్టే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

## రైతు బీమా ఎగ్గొట్టే కుట్ర..

తెలంగాణలో రైతు సమస్యలను అధికార కాంగ్రెస్ పార్టీ పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో రైతు బీమా పథకాన్ని ఎగ్గొట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను కనుమరుగు చేయాలని చూస్తే... ప్రజలు ఈ కాంగ్రెస్ నాయకులనే కనుమరుగు చేస్తారని అన్నారు.రాష్ట్రంలో వివిధ కారణాలతో దాదాపు 7,600 మంది రైతులు మరణిస్తే... వారికి అందాల్సిన రైతు బీమా డబ్బులు ఇప్పటివరకు రాలేదని జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎల్ఐసీకి ఇన్స్యూరెన్స్ ప్రీమియం సకాలంలో చెల్లించకపోవడం వల్లే ఈ క్లెయిమ్స్ ఆగిపోయాయనే వార్తలు వస్తున్నాయన్నారు. ఇది కేసీఆర్ తీసుకొచ్చిన పథకం కాబట్టే... దీనిని ఎలాగైనా మూలనపడేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర చేస్తోందని మండిపడ్డారు. చేతనైతే కొత్త పథకాలు తేవాలి తప్ప, ఉన్న పథకాలను చెడగొట్టవద్దని హితవు పలికారు.మొత్తం 33 రకాల వడ్లు ఉంటే.. ప్రభుత్వం కేవలం 7 రకాల వడ్లను మాత్రమే బోనస్‌కు గుర్తిస్తోందన్నారు. అయితే ఈ 7 రకాల వడ్లు సాగు చేస్తే ఎకరానికి కేవలం 20 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వస్తుందని, అదే మిగతా 26 రకాల వడ్లు వేస్తే ఎకరానికి ఏకంగా 30 క్వింటాళ్ల పంట పండుతుందని చెప్పారు. ప్రభుత్వం చెప్పిన ఆ 7 రకాల వడ్లు పండించడం వల్ల రైతులు ఎకరానికి 10 క్వింటాళ్ల దిగుబడి నష్టపోతారని... అంటే ఒక్కో రైతు ఎకరానికి దాదాపు రూ. 24 వేల ఆదాయం కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు.

## పాకిస్థాన్‌లో అంతా ఐఎస్ఐ పెత్తనమే.. చట్టసభ నిర్ణయాలను ప్రభావితం చేశారు

- మొదటి పేజి తరువాయి

రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ నేరుగా జాతీయ అసెంబ్లీలోనే బాంబు పేల్చారు. పాక్ జాతీయ అసెంబ్లీ సమావేశాల్లో రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ... మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ పాలనలోనే ఈ పరిస్థితి తలెత్తిందని ఆరోపించారు. నాడు ఐఎస్ఐ చీఫ్‌గా ఉన్న జనరల్ ఫైజ్ హమీద్‌కు ఇమ్రాన్ ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛనిచ్చిందని... ఆయన ఏకంగా నాటి స్పీకర్ నివాసంలో జరిగిన అధికారిక సమావేశాల్లో పాల్గొని చట్టసభ కార్యకలాపాలను, కీలక నిర్ణయాలను శాసించారని వెల్లడించారు.ఐఎస్ఐ ఒత్తిళ్ల కారణంగానే చట్టసభలో కొన్ని కీలక మార్పులు చేయాల్సి వచ్చిందన్నారు. ముఖ్యంగా యాంటీ మనీలాండరింగ్ చట్ట సవరణ పూర్తిగా నిఘా సంస్థకు అనుకూలంగా, వారి ఆదేశాల మేరకే అమల్లోకి తెచ్చారని సంచలన నిజాలు బయటపెట్టారు.

అయితే ఇమ్రాన్ ఖాన్ కాలంలో ఐఎస్ఐ పెత్తనాన్ని తప్పుబట్టిన ఖవాజా ఆసిఫ్... తమ ప్రస్తుత ప్రభుత్వం మాత్రం సైన్యంతో కలిసి 'హైబ్రిడ్' విధానంలో నడుస్తోందని సమర్థించుకున్నారు. ప్రస్తుతం తమ దేశంలో పౌర-సైనిక హైబ్రిడ్ పాలనా విధానం అమలవుతోందని, దీనివల్ల మంచి ఫలితాలు వస్తున్నాయని పేర్కొనడం గమనార్హం. అంటే.. పేరుకు ప్రజా ప్రభుత్వం ఉన్నా, ఆర్మీ సపోర్ట్ లేనిదే తాము కూడా ఏమీ చేయలేమని ఆయన పరోక్షంగా ఒప్పుకున్నట్టయింది.

## గాదె సాయికృష్ణ ఘటనపై సీబీఐ ఎంక్వైరీ జరగాలి

- మొదటి పేజి తరువాయి

డిమాండ్ చేశారు జగన్. ఈ ఘటనలో ఏసీపీ, సీపీ సహా అందరి పాత్ర తేలాలని అన్నారు జగన్. సీఐ సస్పెన్షన్ అనేది కేవలం కంటితుడుపు చర్య అని అన్నారు. సీఐని అరెస్ట్ చేయకుండా సాయి తల్లితో బేరసారాలు ఆడతారా అని మండిపడ్డారు జగన్. పోలీసులు, జనసేన లీడర్లు సాయి తల్లిని ప్రలోభపెడుతున్నారని అన్నారు జగన్. ఒక సీఐ స్టేషన్ పరిధిలో నెలలోనే రెండు చావులు నమోదవ్వడం దారుణమని అన్నారు జగన్.

# ఇంటూరి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**-250 మందికి పైగా వైద్య సేవలు -15 రకాల వైద్య పరీక్షలు, ఉచితంగా మందులు**

**-కిమ్స్ ఆసుపత్రి సహకారంతో శిబిరం ఏర్పాటు**





**కందుకూరు పెన్ పవర్, జూన్ 18**

కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో, కందుకూరు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఒంగోలు కిమ్స్ ఆసుపత్రి వైద్యులు రోగులకు వైద్య సేవలు అందించారు. క్యాన్సర్, మూత్రపిండాల వ్యాధుల నిర్ధారణ పరీక్షలతో పాటు 15 రకాల పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందించారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి 250 మందికి పైగా రోగులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు , ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. రోగులను పలకరించి వారి ఆరోగ్య సమస్యల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రక్త పరీక్షలు, బిపి చెకప్, క్రియాటిన్, ఈసీజీ, పాప్ స్మియర్, మెమోగ్రఫి, ఇంకా జనరల్ వైద్య సేవలను ఆయన పరిశీలించారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలతో బాధపడే పేదల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అధికంగా నిధులు అందజేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు 1362 మందికి 10.68 కోట్ల రూపాయల సహాయం అందించామన్నారు. కందుకూరు నియోజకవర్గంలో ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా సుమారు 33 కోట్ల రూపాయల విలువైన సేవలు అందాయని నాగేశ్వరరావు తెలిపారు. ఇంకా పేదలకు సౌకర్యంగా ఉండేలా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. కిమ్స్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్ పథకాల ద్వారా క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు సర్జికల్ ఆంకాలజీ, రేడియేషన్ ఆంకాలజీ, మెడికల్ ఆంకాలజీ వంటి ఆధునిక వైద్య సేవలతో పాటు మూత్రపిండాల సంబంధిత రోగులకు డయాలసిస్ సేవలు కూడా అందించడం సంతోషకరమని ఎమ్మెల్యే నాగేశ్వరరావు చెప్పారు. అలాగే కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్, జీవన్ దాన్ రిజిస్ట్రేషన్ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన కిమ్స్ ఆసుపత్రి యాజమాన్యానికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. శిబిరంలో పాల్గొన్న వారందరికీ ఎమ్మెల్యే సహకారంతో ఏర్పాట్లు చేశారు. వైద్యులు రమణారెడ్డి, హేమంత్, హరికాంత్, వెంకట రమణారెడ్డి, సృజన వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, సీనియర్ నాయకులు ఉప్పుటూరి శ్రీను, నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు శ్రీను, నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, టిడిపి నేతలు కాకుమాని హర్ష, భవనాసి వెంకటేశ్వర్లు, ఘట్టమనేని సుబ్బారావు, చెరుకూరి సూర్యనారాయణ, మచ్చా మనోహర్, నాదెండ్ల మధు, రాధాకృష్ణ, శ్రావణ్, జనసేన నాయకులు కళ్యాణ్, బుచ్చయ్య గుప్తా, పలువురు నాయకులు పాల్గొన్నారు.

పెన్ పవర్
MARKAPURAM మార్కాపురం
మార్కాపురం - ప్రకాశం

# ఏ ఒక్క పొగాకు రైతుకు అన్యాయం జరగనివ్వం

**పొగాకు రైతులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుంది**

**మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

**అమరావతి, జరుగుమల్లి జూన్ 18 పెన్ పవర్**

ఈ వ్యవసాయ సీజన్ లో ఏ ఒక్క పొగాకు రైతుకు అన్యాయం జరగనివ్వమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. గురువారం వెలగపూడి సచివాలయంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజా ప్రతినిధులు, రైతులు, పొగాకు బోర్డు అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష అనంతరం మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మీడియాతో మాట్లాడుతూ....కనిష్ట ధర రూ. 200 కంటే తక్కువ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. నో బిడ్ అనేది లేకుండా అన్ని కొనుగోలు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. వ్యాపారులు అంతా అన్ని ఫ్లాట్ ఫార్మ్ లో వేలంలో పాల్గొని రైతులకు సహకరించాలని కోరారు. భవిష్యత్తులో పొగాకు నియంత్రణపై ప్రభుత్వం, పొగాకు బోర్డు, రైతులు కలిసి చర్చిస్తాం. ఈ సీజన్లో ఏ ఒక్క పొగాకు రైతుకు అన్యాయం జరగనివ్వమని పొగాకు రైతులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.



## సంక్షేమ.. అభివృద్ధి.. ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్

# కూటమి ప్రభుత్వం లక్ష్యం

**- జిల్లా ఇంచార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**

**- అట్టహాసంగా ఒంగోలులో రాష్ట్ర ప్రభుత్వ రెండేళ్ల పాలన విజయోత్సవ సంబరాలు**


**- పాల్గొన్న మంత్రులు డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

**-గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, జిల్లా ఎస్పీ వి. హర్ష వర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, ఎంపీ మాగుంట, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్ రావు, బి ఎన్ విజయకుమార్, డా. ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, ఇంటూరి నాగేశ్వర రావు**

**- ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతిబింబించేలా స్టాళ్ల ఏర్పాటు**







**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 18**

సంక్షేమ ఆంధ్రప్రదేశ్, అభివృద్ధి ఆంధ్రప్రదేశ్, ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పాలన ప్రారంభమై రెండేళ్లు పూర్తి అయిన సందర్భంగా గురువారం ఒంగోలు ఎస్జివిఎస్ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటుచేసిన రాష్ట్ర ప్రభుత్వ రెండేళ్ల పాలన విజయోత్సవ సంబరాలను జిల్లా ఇంఛార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, జిల్లా మంత్రులు డా. డోలా బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు, సంతనూతలపాడు, కనిగిరి, కందుకూరు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు, బి ఎన్ విజయకుమార్, డా. ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, ఇంటూరి నాగేశ్వర రావు, జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, జిల్లా ఎస్పి వి. హర్షవర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, ఎపి పర్యటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డా నూకసాని బాలాజీ, ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ షేక్ రియాజ్, ఎపి మాల కార్పొరేషన్ చైర్మన్ డా విజయ కుమార్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ముప్పవరపు సుచరిత, పిడిసిసి బ్యాంకు చైర్ పర్సన్ డా.కామేపల్లి సీతారామయ్య, ఒంగోలు మార్కెట్ యార్డు చైర్మన్ వెంకటరావు, కల్చర్ కమీషన్ చైర్మన్ తేజస్విని, దర్శి నియోజక వర్గం టిడిపి ఇంచార్జి డా గొట్టిపాటి లక్ష్మీ, జిల్లాస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలసి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. విజయోత్సవ వేడుకల సందర్భంగా జలధార – జలహారతి, జల సురక్షా మాసం, రెండేళ్ల అభివృద్ధి లపై రూపొందించిన ఏవి లను మంత్రులు లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కనిగిరి శాసన సభ్యులు డా ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంఛార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ, రెండేళ్ళ ఎన్డీఏ కూటమి పాలనలో.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమం రెండు చక్రాలుగా ముందుకు సాగుతున్నదన్నారు. రెండేళ్ళ రాష్ట్ర ప్రభుత్వ పాలనలో ప్రకాశం జిల్లా స్వర్ణాంధ్ర వైపు పయనించిదన్నారు. జిల్లా చరిత్రలో తొలిసారిగా 10 వేల కోట్ల పై చిలుకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని, అన్నదాత సుఖీభవ పి.ఎం కిసాన్ పథకం, తల్లికి వందనం, డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం, స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం, దేపం-2 పథకం, పశు సంపద కిసాన్ క్రెడిట్ కార్డులు, ఎన్టీఆర్ భరోసా పింఛను పథకం, మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజి, మత్సకార భరోసా, ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు ఉచిత విద్యుత్, ఎన్టీఆర్ వైద్య సేవ తదితర సంక్షేమ కార్యక్రమాల కోసం జిల్లాలో ఇప్పటికే 7163.86 కోట్ల రూపాయలను సుపరిపాలన ద్వారా సూపర్ సిక్స్ పథకాలతో అందించడం జరిగిందన్నారు. అలాగే ప్రకాశం జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాల అమలులో భాగంగా పంచాయతీ రాజ్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పరిశ్రమల శాఖ, దేవాదాయ శాఖ అధ్వర్యంలో ఇప్పటికే 3068.07 కోట్ల నిధులను మౌలిక వసతుల కల్పనకు మంజూరు చేయడం జరిగిందని ఇంచార్జి మంత్రి వివరించారు. ఒక్క ప్రకాశం జిల్లాలోనే ఎన్డీయే కూటమి పాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యా శాఖామంత్రి నారా లోకేష్ ల సారధ్యంలో 10231.93 కోట్లను రెండేళ్ళ నమ్మకంగా ఖర్చు పెట్టడం జరిగిందన్నారు. ప్రజల ఆశీస్సుల కోసం నేటి కార్యక్రమం చేపట్టినట్లు ఇంచార్జి మంత్రి తెలిపారు. సంక్షేమ ఆంధ్రప్రదేశ్, అభివృద్ధి ఆంధ్రప్రదేశ్, ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని, నేడు ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్ రావాలన్న సంకల్పంతో రాష్ట్రంలో ఆధ్యాత్మికత పెరగాలన్నారు. లక్ష్యంతో హిందూ ధర్మంతో పాటు అన్నీ మతాల ప్రాధాన్యత పెరగాలన్న ఉద్దేశ్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. ప్రకాశం జిల్లాలో ఇప్పటికే దూపదీప నైవేద్యం పేరుతో 214 ఆలయాలకు 2 కోట్ల 57 లక్షల రూపాయలు ప్రతి నెలా ఒకటవ తారీకనే 10వేల రూపాయల వంతున ఇవ్వడం జరుగుచున్నదన్నారు. అలాగే కామన్ గుడ్ ఫండ్ కింద 50 పనులకు 59 కోట్ల 45 లక్షల రూపాయలు మంజూరు చేసి ఆలయాలను పునర్నిర్మాణ పనులు చేపట్టినట్లు ఇంచార్జి మంత్రి తెలిపారు. శ్రీవాణి ట్రస్ట్ కింద మూడు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో 5 వేల ఆలయాల నిర్మాణాలు జరగాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డా డోలా బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ, అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి రూ.10 లక్షల కోట్ల అప్పు ఉండగా, సమర్ధవంతమైన నాయకత్వం లో ఓవైపు ఆ అప్పులు తీర్చుకుంటూ మరో వైపు ప్రజలకు సంక్షేమం అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఎన్నికల్లో చెప్పిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛను పథకం కింద దేశం లో ఏ రాష్ట్రంలో లేని విధంగా అత్యధికంగా పింఛను అందచేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని అన్నారు. దీపం పథకం .2 కింద 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం ఇవ్వడం జరుగుచున్నదన్నారు. అన్నా క్యాంటిన్లను తిరిగి ప్రారంభించడమే కాకుండా, దర్శి, కొండపి వంటి ప్రాంతాలలో కూడా అన్నా క్యాంటిన్ లను నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం మెగా డీఎస్సీతో 16,347 టీచర్ పోస్టులు, 6 వేల కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా రాష్ట్రానికి 20 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకు వచ్చి, 21 లక్షల మంది ఉపాధి కల్పనకు కృషి చేస్తున్నట్లు మంత్రి వివరించారు. ఎంత మంది చదువుకున్న పిల్లలు ఉంటే అంతమందికి వర్తించేలా తల్లికి వందనం, ఆటో డ్రైవర్ల సేవలో, మత్స్యకార సేవలో వంటి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. వెలుగొండ ప్రాజెక్టు ఈ సంవత్సరంలో పూర్తీ చేసి నలమల సాగర్ లోని నీరు తీసుకురావడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేసారు. పాలేరు, కొరిశపాడు ఎత్తిపోతల పథకాలకు నిధులు కేటాయించి వాటిని పూర్తీ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తూ ముందుకు పోతున్నట్లు మంత్రి తెలిపారు. పోలవరం, వెలుగొండ, అమరావతి నిర్మాణం మళ్లీ వెనక్కి పోకుండా ఉండాలంటే కూటమి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావాలని, అలాగే కూటమి ప్రభుత్వం ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ, రెండేళ్ళ పాలనలో చేపట్టిన మంచి కార్యక్రమాలను ప్రజల్లో తీసుకువెళ్ళాలన్న ఉద్దేశ్యంతో ప్రతి జిల్లా కేంద్రంలో, నియోజక వర్గ కేంద్రంలో ఈ కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరుగుచున్నదన్నారు. రైతు నుంచి యువత వరకు, మహిళల నుంచి వృద్ధుల వరకు, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అమలు చేసిన ఆరు హామీలు నేడు కోట్లాది మంది జీవితాల్లో మార్పుకు నాంది పలుకుతున్నాయన్నారు. ఎన్టీఆర్ భరోసా, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, స్త్రీ శక్తి, దీపం 2.0, మరియు యువతకు ఉపాధి అవకాశాలు వంటి కార్యక్రమాలు లక్షలాది కుటుంబాలకు భరోసా, ఆత్మవిశ్వాసం, మరియు ఆర్థిక బలాన్ని అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, సంక్షేమం మరియు అభివృద్ధిని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తూ, నవ్యాంధ్ర నిర్మాణంలో వేగంగా అడుగులు వేస్తోంది. గత ప్రభుత్వం వెలుగొండ ప్రాజెక్టును పూర్తీ చేయకుండానే జాతికి అంకితం చేయడం జరిగిందన్నారు. నేడు 500 కోట్ల రూపాయలతో వెలుగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్స్ పనులు చేపట్ట చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటకు కట్టుబడి మార్కాపురం జిల్లా ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. అలాగే ప్రజల కోరిక మేరకు అశాస్త్రీయంగా గత ప్రభుత్వం చేపట్టిన జిల్లాల పునర్విభజనలో భాగంగా బాపట్ల జిల్లాలోకి వెళ్లిన అద్దంకిని, నెల్లూరు జిల్లాలోకి వెళ్లిన కందుకూరు నియోజకవర్గాలను తిరిగి ప్రకాశం జిల్లాలోకి కలిపినట్లు గుర్తు చేశారు. దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వనన్ని సంక్షేమ పింఛన్లను రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అందిస్తుందని మంత్రి గొట్టిపాటి వివరించారు. ఈ పింఛన్ల కోసం ప్రతీ ఏటా రూ.33 వేల కోట్లను ఖర్చు చేస్తున్నామని తెలిపారు. రైతులు ఆర్థికంగా ఇబ్బంది పడకుండా నల్ల బర్లీ పొగాకు ను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేసిందని మంత్రి చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల సంక్షేమం కోసం రూ.10,000 కోట్లకు పైగా తల్లికి వందనం ద్వారా అందించినట్లు వివరించారు. పాఠశాల విద్య బలోపేతానికి 16,000 పైగా టీచర్ పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేశామని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. గుండ్లకమ్మ అభివృద్ధిని అడ్డుకోవడమే కాకుండా., అబద్ధపు ప్రచారాలతో ప్రాజెక్టు పూర్తయ్యిందని జాతికి అంకితం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గుండ్లకమ్మ ముంపు గ్రామాలకు రూ.900 కోట్లకు పైగా నిధులను మంజూరు చేశామన్నారు. ప్రతినెలా గుండ్లకమ్మ ప్రాజెక్టును ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తున్నారని తెలిపారు. ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ, రెండేళ్లలో ప్రజలకు కల్పించిన నమ్మకం, అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించేలా ఈ విజయోత్సవ కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించుకోవడం జరుగుచున్నదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి అభివృద్ధి, సంక్షెం రెండు కళ్ళు లాంటివన్నారు. గడిచిన 23 నెలల కాలంలో రాష్ట్రానికి 23 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకురావడం జరిగిందని, దేశ మొత్తంలో 25 శాతం పెట్టుబడులు అని అన్నారు. రామయపట్నం పోర్టు రాకతో ప్రకాశం జిల్లా కు సుమారు 4 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు రాబోతున్నాయని, అందుకనుగుణంగా మరిన్ని మౌలిక వసతులతో ఒంగోలు నగరాన్ని మరింతగా అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ రెండేళ్ళ పాలనలో సాధించిన ప్రగతిని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు వివరిస్తూ, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అన్నీ శాఖల సమన్వయంతో పూర్తి చేస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలో జిల్లా యంత్రాంగం కృషి చేస్తున్నదన్నారు. ఎంతో విజన్ తో కూడుకున్న జలధార -- జల హారతి కార్యక్రమాన్ని 100 రోజుల యాక్షన్ ప్లాన్ తో జిల్లాలో పటిష్టంగా చేపట్టడం జరుగుచున్నదన్నారు. 2024 సంవత్సరం ముందు జిల్లలో వాటర్ టేబుల్ 9 మీటర్ల లోతులో ఉంటే, ఈ రెండేళ్ళ పాలన లో తీసుకున్న జల సంరక్షణ కార్యక్రమాల వలన నేడు జిల్లా లో 3 మీటర్లు వాటర్ పెరిగి నేడు 9 మీటర్ల లోతులో ఉందన్నారు. ఒక మీటర్ వాటర్ లెవల్ 4 టిఎంసి నీటి తో సమానమని కలెక్టర్ వివరించారు. జిల్లా ఎస్పి హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ, రెండేళ్ళ పాలనలో పోలీసు శాఖ ఎంతో పురోగతి సాధించడంతో పాటు క్రైమ్ శాతం తగ్గిందన్నారు. శాంతిభద్రతల పరిస్థితి మెరుగుపరచాలి, అంకిత భావంతో పనిచేయాలి, ప్రజలకు మరింతగా సేవ చేయాలన్న ఆశయంతో ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాల మేరకు పోలీసు శాఖ మొత్తం కష్టపడి పనిచేస్తూ ప్రజలకు మరింత సేవ చేయాలన్న లక్ష్యంతో పోలీసు శాఖ ముందుకు పోతున్నదన్నారు. గత రెండు సంవత్సరాల కాలంలో పోలీసు శాఖ తీసుకున్న చర్యలు వలన 25 శాతం మేర క్రైమ్ రేట్ తగ్గించడం జరిగిందన్నారు. అలాగే మహిళల పై కూడా 22 శాతం మేర క్రైమ్ రేట్ తగ్గించడం జరిగిందని ఎస్పి వివరించారు. సిసి టివి, డ్రోన్స్ వినియోగం వంటి సాంకేతికతను వినియోగిస్తూ, శాంతి భద్రతల పట్ల ప్రజల్లో నమ్మకం పెంచేలా పోలీసు శాఖ నిరంతరం పనిచేస్తున్నదన్నారు. ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు మాట్లాడుతూ, గడిచిన రెండేళ్ల కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో ఒకవైపు సంపద పెంచుతూనే, మరోవైపు సంక్షేమ కార్యక్రమాలను, అభివృద్ధిని సమాంతరంగా ముందుకు తీసుకువెళ్తున్నట్లు తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో సంక్షేమం, అభివృద్ధి సమపాళ్ళలో సాగుతున్నాయి. గడిచిన రెండు సంవత్సరాల కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా సామజిక పెన్షన్ల పెంపుదల, అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకు సంవత్సరానికి 20 వేలు, తల్లికి వందనం పథకం కింద చదువుకొనే ప్రతి పిల్లవానికి సంవత్సరానికి 15 వేలు, ఫీజు రీయింబర్స్మెంట్, స్త్రీ శక్తి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలందరికీ ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం,దివ్యాంగులందరికీ ఉచిత బస్ సౌకర్యం, ఆటో డ్రైవర్ సేవలో పథకం కింద ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 15 వేలు, దీపం 2.0 పథకం కింద అర్హులైన కుటుంబాలకు సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ప్రతి కుటుంబానికి కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. ఎపి పర్యటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డా. నూకసాని బాలాజీ మాట్లాడుతూ, మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని నిరూపిస్తూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ గడిచిన రెండేళ్ళ కాలంలో పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ ముందుకు పోతున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని అన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉండే ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని స్పష్టం చేసారు. ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ ఎస్ కె రియాజ్ మాట్లాడుతూ, ఎన్నికల సమాయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజల సంక్షేమం, అభివృద్దే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. తొలుత ఎస్జివిఎస్ కన్వెన్షన్ ప్రాంగణంలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రులు, శాసన సభ్యులు, ప్రజాప్రతినిధులు తిలకించారు. ఈ సందర్భంగా డిఆర్డిఎ ద్వార్ బ్యాంకు లింకేజి కింద 13,969 స్వయం సహాయక సంఘాలకు 210.30 కోట్ల రూపాయలు, స్త్రీ నిధి పథకం కింద 2,514 మందికి 22.58 కోట్ల రూపాయలు, మెప్మా ద్వారా 918 స్వయం సహాయక సంఘాలకు 10.24 కోట్ల రూపాయల మెగా చెక్కులను లబ్దిదారులకు, మంత్రులు అందచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**కందుకూరు పెన్ పవర్,జూన్ 18**

అర్బన్ పరిధిలోని 15, 16, 17, 18, 21, 23 వార్డులలో సూపర్వైజర్ షకీలా ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిడిపీఓ ఉషారాణి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో ఆట పాటలతో కూడిన విద్యను అందించి సమగ్ర అభివృద్ధిని పెంపొందించి అక్షరాలు, అంకెలు నేర్పించి వారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం చాలా ఆనందంగా ఉందన్నారు. మూడు సంవత్సరాలు నిండిన ప్రతి బిడ్డను అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని ఆమె తెలిపారు. అంగన్వాడి పిలుస్తుంది కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తూ చిన్నారుల భవిష్యత్తుకు బాటలు వేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. బడి ఈడు పిల్లలను సైతం గుర్తించి వారిని అంగన్వాడికి వచ్చేలా కార్యకర్తలు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె కార్యకర్తలకు సూచనలు చేశారు. అంగన్వాడి వల్ల ప్రయోజనాలను ప్రతి బాలింతకు గర్భవతికి వివరించాలని ఆమె అన్నారు. అంగన్వాడీ కేంద్రంలో విద్య పూర్తి అయిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఖాజీపాలెం వద్దు స్కూలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సూపర్వైజర్లు యు.ప్రభావతి, ఎల్.లక్ష్మీదేవమ్మ, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధిపై జాయింట్ కలెక్టర్‌కు వినతి

**బిజెపి నాయకులు అప్పిశెట్టి**



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 18**

బీజేపీ నాయకులు అప్పిశెట్టి ఉదయ శంకర్ జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులును మర్యాదపూర్వకంగా కలిసి గిద్దలూరు నియోజకవర్గానికి సంబంధించిన పలు ప్రజా సమస్యలు, అభివృద్ధి అవసరాలను వివరించారు. గిద్దలూరు ప్రాంతంలో రహదారులు, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్యం, విద్య , వైద్య రంగాల్లో మరింత అభివృద్ధి చర్యలు చేపట్టాలని ఆయన విన్నవించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిపాలన దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్‌ను కోరారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు ప్రజా సమస్యలపై స్పందించి, సంబంధిత అంశాలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు అప్పిశెట్టి తెలిపారు.

# ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ సత్తా చాటిన శ్రీ హర్షిణి జూనియర్ కళాశాల విద్యార్థులు



**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు జూన్ 18**

ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ--2026 పరీక్షల ఫలితాలలో శ్రీ హర్షిణి జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మరోసారి సంస్థకు గర్వకారణంగా నిలిచారని కళాశాల యాజమాన్యం పేర్కొంది.

ఇటీవల విడుదలైన ఫలితాలలో సీనియర్ ఇంటర్మీడియట్ (ఎంపీసీ) విభాగంలో బి. ధరణి, ఎస్. భార్గవి అనే ఇద్దరు విద్యార్థినులు 991 మార్కులు సాధించగా, 990 పైన మార్కులు 5 మంది విద్యార్థులు, 950 పైన మార్కులు 210 మంది విద్యార్థులు సాధించి విశేష ప్రతిభను కనబరిచారని తెలిపింది. జూనియర్ ఇంటర్మీడియట్ (ఎంపీసీ) విభాగంలో ఎ. వసంతలక్ష్మి, చి. లలితవేణి, జి. అశ్విని అనే ముగ్గురు విద్యార్థినులు 467 మార్కులు సాధించగా, 465 పైన మార్కులు 32 మంది, 460 పైన మార్కులు 124 మంది, 450 పైన మార్కులు 261 మంది విద్యార్థులు సాధించి తమ ప్రతిభను చాటారని తెలియజేసింది. అలాగే జూనియర్ ఇంటర్మీడియట్ (బైపీసీ) విభాగంలో ఎ. ఫైజీ, ఆర్.వి. పల్లవి అనే ఇద్దరు విద్యార్థినులు 451 మార్కులు సాధించగా, 440 పైన మార్కులు 15 మంది విద్యార్థులు సాధించి విశేష ప్రతిభ కనబరిచినట్లు తెలిపింది. విద్యార్థులు సాధించిన ఈ అద్భుత ఫలితాలు శ్రీ హర్షిణి జూనియర్ కళాశాల అందిస్తున్న నాణ్యమైన బోధన, క్రమశిక్షణతో కూడిన శిక్షణ, విద్యార్థుల కృషి, అంకితభావం, తల్లిదండ్రుల సహకారానికి నిదర్శనమని కళాశాల యాజమాన్యం పేర్కొంది. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించిన శ్రీ హర్షిణి విద్యాసంస్థల చైర్మన్ గొరంట్ల రవికుమార్, కరస్పాండెంట్ గొరంట్ల కవిత, డైరెక్టర్ గొరంట్ల హరీష్, జనరల్ మేనేజర్ శివరామ్, డీన్ దాడి ఆంజనేయులు, బి. వెంకట రామయ్య, ప్రిన్సిపాల్స్ ఎం. ఏడుకొండలు, డి. రమేష్ , అకాడమిక్ డీన్ కె. నారాయణ, అధ్యాపక బృందం విద్యార్థుల విజయంపై హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులు ఐఐటీలు, ఎన్ఐటీలు మరియు దేశంలోని ఇతర ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలలో ప్రవేశాలు సాధించేలా అత్యుత్తమ శిక్షణ అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

# భూ సమస్యల కార్యక్రమానికి ఏర్పాట్లను పరిశీలన

## కనిగిరి డివిజనల్ అభివృద్ధి అధికారి కె శ్రీనివాసరెడ్డి

**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 18**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు ముఖ్య భూ పరిపాలన కమిషనర్ ఆదేశాల మేరకు ప్రజల భూ సంబంధిత సమస్యల సత్వర పరిష్కారం కోసం చేపట్టిన "ఒక నెల -- ఒక నియోజకవర్గం - నాలుగు పర్యటనలు" కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని సి ఎస్ పురం ఆర్ఎంఎస్ ఫంక్షన్ హాల్ లో నేడు శుక్రవారం నిర్వహించనున్న కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను మండల స్పెషల్ ఆఫీసర్, కనిగిరి డివిజనల్ అభివృద్ధి అధికారి కె. శ్రీనివాసరెడ్డి గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వహణకు అవసరమైన వసతులు, ప్రజల నుంచి వినతులు స్వీకరించే కౌంటర్లు, రికార్డుల నిర్వహణ, అధికారుల సమన్వయం తదితర అంశాలపై ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమానికి కనిగిరి శాసనసభ్యులు ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్



ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ మరియు వివిధ శాఖలకు చెందిన జిల్లా మండల స్థాయి అధికారులు పాల్గొంటారని తెలిపారు భూమికి సంబంధిత సమస్యలను పరిష్కరించుటకు ప్రజల నుండి వినతులను నేరుగా స్వీకరించి సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు ప్రజలు ఈ



అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ భూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి ప్రతాపరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో బ్రహ్మానందరెడ్డి, ఎంఈఓ జె ప్రసాదరావు, ఏపీవో సుబ్బారావు, ఏపిఎం లక్ష్మీనారాయణ, ఎంఏఓ శ్రీనివాసులు, వి ఏ ఎస్, మెడికల్ ఆఫీసర్ మరియు ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ మరియు పంచాయతీ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

# ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాల్లో నక్షత్ర అకాడమీ ఘన విజయం

## -రాష్ట్రస్థాయి మార్కులతో విద్యార్థుల ప్రతిభ

## -991 మార్కులతో బవిత చౌదరి అద్భుత ప్రదర్శన



**కందుకూరు పెన్ పవర్, జూన్ 18:**

ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు--2026 ఫలితాల్లో కందుకూరుకు చెందిన నక్షత్ర ఐఐటీ-జేఈఈ అకాడమీ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి అత్యున్నత ఫలితాలను నమోదు చేశారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులు సాధించి విద్యాసంస్థకు మరోసారి ఖ్యాతిని తీసుకువచ్చారు.

**ప్రథమ సంవత్సరంలో అత్యుత్తమ ఫలితాలు...:** జూనియర్ ఇంటర్మీడియట్ విభాగంలో ఎన్. హారిణి, పి. జ్ఞాన మేఘన 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచారు. అలాగే కారం సెట్టి వెంకట సాయి బాల విఘ్నేష్, కొంక శ్రీ లక్ష్మీప్రియ, గుండాల అలేఖ్య రెడ్డి 465 మార్కులు సాధించి ప్రతిభ చాటారు. ఈ విభాగంలో 460 మార్కులు మరియు అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన వారు 27 మంది ఉండగా, 450 మార్కులకు పైగా 50 మంది, 400 మార్కులకు పైగా 101 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం విశేషంగా నిలిచింది.

**ద్వితీయ సంవత్సరంలో మెరిసిన విద్యార్థులు...:** సీనియర్ ఇంటర్మీడియట్ ఫలితాల్లో సి.హెచ్. బవిత చౌదరి 1000 మార్కులకు గాను 991 మార్కులు సాధించి అత్యున్నత ప్రతిభ కనబరిచారు. జి. ప్రణతి, ఎం. శ్రీ ధర్మిత, కె. అనన్య, కె.వి. వర్షిణి 990 మార్కులు సాధించి సంస్థ ఖ్యాతిని ఇనుమడింపజేశారు. ద్వితీయ సంవత్సరంలో 990 మార్కులు అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన వారు 5 మంది ఉండగా, 980 మార్కులకు పైగా 16 మంది, 950 మార్కులకు పైగా 43 మంది, 900 మార్కులకు పైగా 68 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. కృషి, క్రమశిక్షణకు ఫలితమే విజయం ఈ సందర్భంగా నక్షత్ర ఐఐటీ-జేఈఈ అకాడమీ డైరెక్టర్ పి. శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థుల కృషి, పట్టుదల, క్రమశిక్షణకు ఈ అద్భుత ఫలితాలు నిదర్శనమని పేర్కొన్నారు. విద్యార్థుల విజయాల్లో అధ్యాపకుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం కీలక పాత్ర పోషించాయని అన్నారు. నిరంతర పర్యవేక్షణ, ప్రణాళికాబద్ధమైన బోధన, పరీక్షా విధానాల ద్వారా విద్యార్థులను ఉన్నత లక్ష్యాల వైపు నడిపిస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం సంస్థ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ మంచి సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు.

**అభినందనలు తెలిపిన యాజమాన్యం..:** అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థులతో పాటు వారిని తీర్చిదిద్దిన అధ్యాపక బృందాన్ని యాజమాన్యం అభినందించింది. భవిష్యత్తులో కూడా విద్యార్థులు జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి సంస్థకు, తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించింది. నక్షత్ర ఐఐటీ-జేఈఈ అకాడమీ విద్యార్థుల ఈ విజయాలు రాబోయే విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఈ ఫలితాలతో నక్షత్ర ఐఐటీ-జేఈఈ అకాడమీ మరోసారి విద్యా రంగంలో తన ప్రత్యేకతను చాటుకుంది.

# ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాల్లో బీఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యార్థుల సత్తా

## -470కి 467 మార్కులతో రాష్ట్రస్థాయి ప్రతిభ -అత్యధిక మార్కులతో కళాశాలకు మరోసారి గుర్తింపు




**కందుకూరు పెన్ పవర్, జూన్ 18:**

ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాల్లో కందుకూరుకు చెందిన బీఆర్ ఆక్స్‌ఫర్డ్ ఐఐటీ మెడికల్ అకాడమీ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కళాశాల ఖ్యాతిని రాష్ట్రస్థాయికి చాటారు. గురువారం విడుదలైన ఫలితాల్లో కళాశాలకు చెందిన జ్యోతిరాదిత్య, నిఖిత, షాజియా, హర్షిణి, లక్ష్మి తన్మయి జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో విశేష ప్రతిభ కనబరిచారు. ఈ ఫలితాలతో విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. అంతేకాకుండా కళాశాలకు చెందిన 14 మంది విద్యార్థులు 466 మార్కులు సాధించడం విశేషంగా నిలిచింది. సప్లిమెంటరీ పరీక్షల్లో అత్యధిక ఉత్తీర్ణత శాతం నమోదు చేసి తమ విద్యాసంస్థ మరోసారి ప్రత్యేక గుర్తింపు పొందిందని కళాశాల చైర్మన్ ఉన్నం భాస్కరరావు తెలిపారు.

**కృషికి ఫలితమే విజయాలు....**

ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బి. వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు జి. బాల భాస్కరరావు, బి. నరేంద్రబాబు మాట్లాడుతూ విద్యార్థుల పట్టుదల, అధ్యాపకుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారమే ఈ విజయాలకు కారణమని పేర్కొన్నారు. విద్యార్థులను లక్ష్యసాధన వైపు నడిపించేందుకు కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం నిరంతరం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. క్రమశిక్షణతో కూడిన బోధన, వ్యక్తిగత పర్యవేక్షణ, నిరంతర పరీక్షల నిర్వహణ వంటి అంశాలు మంచి ఫలితాలను సాధించడంలో దోహదపడ్డాయని వివరించారు.

**అభినందనలు తెలిపిన యాజమాన్యం....**

అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థులతో పాటు వారిని తీర్చిదిద్దిన అధ్యాపక బృందాన్ని కళాశాల యాజమాన్యం అభినందించింది. భవిష్యత్తులో కూడా ఇదే స్థాయి ప్రతిభను కొనసాగించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించింది. ఈ ఫలితాలు రాబోయే విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని, కృషి, పట్టుదల ఉంటే ఏ లక్ష్యాన్నైనా చేరుకోవచ్చని యాజమాన్యం పేర్కొంది.

# ఘనంగా ఝాన్సీ లక్ష్మీ బాయ్ వర్ధంతి



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 18**

గిద్దలూరు శాఖా గ్రంథాలయంలో గురువారం వీర నారిమణి ఝాన్సీ లక్ష్మీబాయి వర్ధంతి ని ఘనంగా నిర్వహిచారు. సందర్భంగా ఆమె చిత్ర పటానికి పులమాలవేసి నివాళులు అర్పించారు. ప్రకాశం జిల్లా సత్య సాయి సేవా దళ్ బాధ్యులు రామ్మోహన్ రావు పాల్గొని మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో అద్భుతమైన వీరనారిగా, మహిళా శక్తికి ప్రతీకగా నిలిచిన వ్యక్తి ఝాన్సీ రాణి లక్ష్మీబాయి ఆమె అసలు పేరు మణికర్ణికయని ఆంగ్లేయుల కుట్రలను ధిక్కరించి, తన చివరి శ్వాస వరకు ఝాన్సీ రాజ్యం కోసం, పోరాడిన వీరవనిత లక్ష్మీబాయి అన్నారు .ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు ప్రసన్నకుమారి గ్రంథాలయ అభివృద్ధి కమిటి ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు సయ్యద్ ఫరూఖ్ పాఠకులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ విజయోత్సవ బైక్ ర్యాలీని సభను జయప్రదం చేచేయాలి

**టిడిపి నాయకులు కమతం**

**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 18**



కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం శుక్రవారం గిద్దలూరు పట్టణంలో భారీ విజయోత్సవ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు నియోజకవర్గ టీడీపీ నాయకులు కమతం శ్రీనివాసులు తెలిపారు.

ఈ సందర్భంగా కమతం శ్రీనివాసులు మాట్లాడుతూ... శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ విజయోత్సవ బైక్ ర్యాలీ అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగనుందని పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం పట్టణంలోని ప్రముఖ కూడలి అయిన గాంధీ బొమ్మ సెంటర్ నుండి ఈ ర్యాలీ ప్రారంభమై, నరవ రోడ్డులోని శ్రీ సీతారామ కళ్యాణ మండపం వరకు కొనసాగుతుందని వివరించారు. కూటమి ప్రభుత్వ రెండేళ్ల విజయాలు, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసినట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత పెద్ద సంఖ్యలో బైక్‌లతో తరలివచ్చి ఈ విజయోత్సవర్యాలీని విజయవంతం చేయాలని ఆయనకోరారు.

# తాటిపర్తి మంచోడు మీరే మళ్ళీ గేలిపించుకోండి

**సీనియర్ నాయుకులు మాజీ ఎమ్మెల్యే కే పి కొండారెడ్డి**




**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ జూన్ 18**

యర్రగొండపాలెం నుండి పోటీ చేసి గెలిచిన మీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మంచోడు అని,రాబోయే ఎన్నికల్లో ఇక్కడినుండే పోటీ చేస్తాడని మళ్ళీ మీరే గెలిపించుకోవాలని, సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే కే పి కొండారెడ్డి అన్నారు. గురువారం నియోజకవర్గంలో జరిగిన శుభ కార్యక్రమానికి హాజరైనా ఆయన తాటిపర్తి క్యాంపు కార్యాలయానికి చేరుకొని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్,నాయకులు కార్యకర్తలతో ముచ్చటించారు.యర్రగొండపాలెం రెండవ పులివెందుల అని చంద్రబాబు పోటీ చేసిన గెలవలేదని, తానుగతంలో పోటీచేసిన ప్రతి ఎన్నికల్లో మెజార్టీ ఇచ్చిన నియోజకవర్గం యర్రగొండపాలెమని అన్నారు. రాష్ట్రంలో మంత్రులను, ఎమ్మెల్యే లను నిద్రలేకుండా చేస్తూ, నిత్యం ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతు వైస్సార్సీపీ గొంతుక వినిపిస్తున్న నాయకుడు తాటిపర్తి చంద్రశేఖర్ అని కితాబు ఇచ్చారు. నియోజకవర్గంలో కొందరు చేస్తున్నా పుకార్లను నమ్మవద్దని, ఎన్నికలకు నాలుగు నెలల ముందువచ్చి గెలుపు జెండా ఎగురావేసిన తాటిపర్తి గట్స్ అధిష్టానానికి తెలుసని, ఆయన ను బదిలీ చేసే ఆలోచన జగనన్న చేయరని అన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గం ప్రజలతో మంచోడు అనిపించుకున్నా తాటిపర్తి చంద్రశేఖర్ అండగా నిలవాలని, నిత్యం ప్రజలకు అందుబాటులో వుండే నాయకులు ఆరుదని, తాటిపర్తి నిత్యం మీకు అందుబాటులో వుంటున్నారని పార్టీ శ్రేణులను సూచించారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు ఏకుల ముసలారెడ్డి,కొప్పర్తి ఓబుల్ రెడ్డి, రామావత్ అరుణబాయి, తదితరులు పాల్గొన్నారు.

# హార్టికల్చర్ రంగ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

## మోదీ ప్రభుత్వ పుష్కర కాలంలో దేశ పురోభివృద్ధి -ఏపీకి కేంద్రం భారీ నిధులు.

## బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రా రెడ్డి వెల్లడి







**మార్కాపురం పెన్ పవర్ జూన్ 18**

మార్కాపురం జిల్లాను వెనుకబడిన ప్రాంతంగా గుర్తించి హార్టికల్చర్ రంగ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రా రెడ్డి అన్నారు.కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో సాధించిన విజయాలపై గురువారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు పివి కృష్ణారావు తో కలిసి ఆయన స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏలూరి మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం పుష్కర కాలంలో దేశం ఎంతో పురోభివృద్ధి సాధించిందని, అలాగే ఏపికి కేంద్రం భారీ స్థాయిలో నిధులు మంజూరు చేస్తుందని అన్నారు.సంక్షేమ, అభివృద్ధి మరియు రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు.ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, రాజధాని అమరావతి నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం రూ.23,500 కోట్లు కేటాయించిందని తెలిపారు. అలాగే వెనుకబడిన మార్కాపురం జిల్లాలో తాగునీటి సమస్య పరిష్కారానికి జల జీవన్ మిషన్ ద్వారా రూ.1,290 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో స్టేట్ హైవేలను, నేషనల్ హైవేలతో అనుసంధానం చేస్తూ రవాణా సదుపాయాలను మెరుగుపరుస్తున్నామని పేర్కొన్నారు. కేంద్ర పథకాలు ప్రతి పౌరుడికి చేరేలా పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టుకు రూ.905 కోట్లు కేటాయించగా, నిర్వాసితులకు త్వరలోనే పరిహారం అందించి ప్రాజెక్టును పూర్తి చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణం కోసం కేంద్రం రూ.13,175 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం గ్రాంట్లు, పథకాలు, హైవేలు, రాజధాని అభివృద్ధి తదితర అంశాల కోసం సుమారు రూ.14 లక్షల కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో రైల్వే, రహదారి మార్గాల విస్తరణతో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమవుతున్నాయని తెలిపారు.శ్రీశైలం వరకు రైల్వే ప్రాజెక్టు, నేషనల్ హైవే నిర్మాణ పనులు త్వరలో పూర్తయ్యేలా కేంద్రం సహకారం అందిస్తుందని, అటవీ అనుమతుల ప్రక్రియ కొనసాగుతోందన్నారు. మార్కాపురం ప్రాంతంలో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు అవకాశాలపై కూడా కేంద్రాన్ని కోరనున్నట్లు తెలిపారు. త్వరలోనే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ వెలిగొండ ప్రాజెక్టును సందర్శించనున్నట్లు బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రా రెడ్డి వెల్లడించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు పివి కృష్ణారావు మాట్లాడుతూ జిల్లాలో ప్రతి గ్రామంలో బీజేపీ జెండా ఎగరవేస్తూ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తామని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తంగిరాల అశోక్ రెడ్డి, నాయకులు మద్దెల లక్ష్మీదేవి, పువ్వాడ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గిద్దలూరులో ఘనంగా యోగా

## మున్సిపల్ కమిషనర్ ఇ.వి. రమణబాబు



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 18**

అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల ముందస్తు వేడుకల్లో భాగంగా గురువారం గిద్దలూరు పట్టణంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ పాతాళ నాగేశ్వర స్వామి సన్నిధిలో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఘనంగా యోగా ను నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ... మానసిక ప్రశాంతతకు, శారీరక దృఢత్వానికి యోగా ఎంతో దోహదపడుతుందన్నారు . ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను ఒక భాగంగా చేసుకోవాలని, తద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక యోగా సాధకులు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వీనస్ వెల్నెస్ కోచ్ గంటేన రవికుమార్ ఆధ్వర్యంలో వివిధ రకాల యోగాసనాలను వేశారు.

# వీధి లైట్లు ఏర్పాటు చేయాలని వినతి



**పెన్ పవర్, సంతమాగులూరు, జూన్ 18**

సంతమాగులూరు మండలంలోని కామేపల్లి గ్రామ పరిధిలో వీధి దీపాలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని స్పెషల్ పంచాయతీ కార్యదర్శి అధికారికి మండల జనసేన నాయకులు షేక్ మీరావలి వినతి పత్రం అందజేశారు. కామేపల్లి గ్రామంలోని శివాలయం బజారులో ఇటీవల మూడు ఇండ్లలో దొంగ తనానికి ప్రత్నించగా ఇంటి యజమానులు అప్రమత్తం అయి అరవడంతో దొంగలు పారిపోయారు. రోజుల వ్యవధిలోనే పలుమార్లు ఇలా జరగటం వలన గ్రామ ప్రజలు భయందోళనకు గుర్రైయ్యారు. దీనికి ప్రధాన కారణం వీధి లైట్లు లేకపోవడం వల్లనే దొంగలను గుర్తించలేకపోయామని తెలియజేసారు. కావున ప్రస్తుత పరిస్థితుల దుష్ట్యా వీధి లైట్లు ఏర్పాటు చేయవలసిందిగా వినతి పత్రం అందజేశారు.

# గాదె సాయి కృష్ణ తల్లికి నాయం చేయాలి

**కందుకూరు పెన్ పవర్, జూన్ 18:**

కృష్ణ లంక నివాసి గాదె సాయి కృష్ణ ను పోలీసు తీసుకుని వెళ్లి చిత్రహింసలు చేసి తీవ్రంగా కొట్టి అతని జాడ లేకుండా చేసిన పోలీసులను అరెస్టు చేసి జైలుకు పంపించి శిక్షించాలని కందుకూరు పట్టణ కాపు నాయకులు దేవీశెట్టి రాజేష్ , ఏకాంబరం విశ్వనాథ్ , దేవీశెట్టి వెంకటరావు, గోకరాజు రవి , దండే రమేష్, పువ్వాడి శ్రీనువాసులు, పువ్వాడి సుధాకర్, తిరుమలశెట్టి సుబ్బారావు తదితర లు డిమాండ్ చేశారు. తప్పు చేసిన వారిని కోర్టు ద్వార శిక్షించాలే గాని చిత్రహింసలు చేసే హక్కు ఎవరికిలేదన్నారు. రోజు రోజుకు ఈ రాష్ట్రం లో కాపుల పై దాడులు పెరిగి పోవటం అందోళన గా ఉందన్నారు. కుటమి ప్రభుత్వం కాపులకు న్యాయం చేస్తుదని నమ్మి కాపులు గంపగుర్తుగా ఓట్లు వేస్తే వారికి అన్యాయం జరుగుతుదన్నారు. ఆంధ్ర ప్రదేశ్ కు మధ్యలో ఉన్న విజయవాడ లోనే కాపులకు రక్షణ లేకుండా పోయిదని ఆవేదన వ్యక్తం చేశారు. భవిషత్తు లో ఇటువంటి చర్యలు పునరావత్తం కాకుండా ఉండాలంటే ప్రభుత్వాలు దోషులను కఠినం శిక్షించాలని కోరారు.

# ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కి స్వాగతం పలికి సన్మానించిన షేక్ హసీనా.



**కొమరోలు పెన్ పవర్ జూన్ 18**

కొమరోలు మండలం కొమరోలు పంచాయతీలోని హనుమంత రాయనిపల్లి గ్రామానికి గురువారం వచ్చిన గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డికి గిద్దలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్, గిద్దలూరు నియోజకవర్గ తెలుగు మహిళా నాయకురాలు షేక్ హసీనా ఘన స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. హనుమంతరాయన పల్లి గ్రామంలో పట్టాభి రామస్వామి నూతన ఆలయ, పోతురాజు పోలేరమ్మ నూతన విగ్రహాల ప్రతిష్ట ,ధ్వజ ప్రతిష్ట కార్యక్రమాలు గత మూడు రోజులుగా ఘనంగా సాగుతున్నాయి .ఆ వేడుకలలో పాల్గొనేందుకు గురువారం గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి హనుమంతురాయపల్లి గ్రామానికి వచ్చారు .ఆ సందర్భాన్ని పురస్కరించుకుని ఆ గ్రామానికి చెందిన గిద్దలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షేక్ హసీనా తన ఇంటి వద్ద గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డికి ఘన స్వాగతం పలికి, ఘనంగా సన్మానించి ఇంటిలోనికి ఆహ్వానించారు. ఆ సందర్భంగా హనుమంతురాయనిపల్లి గ్రామంతో పాటు మండలంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను హసీనా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కు వివరించారు. హనుమంతరాయుని పల్లె తన స్వగ్రామం అని అందువల్ల గ్రామాభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ తనకు తెలియజేయాలని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి షేక్ హసీనాను కోరారు. అనంతరం హసీనా ఏర్పాటుచేసిన తేనెటీ విందులో నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు .ఆ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు హనుమంతురాయపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు. ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి షేక్ హసీనా కుటుంబ సభ్యులు అభిమానులు పాల్గొన్నారు.

# నీట్ యూ జీ పునః పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఆర్ టి సి బస్సుల్లో ఉచిత ప్రయాణం

**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 18**

ఈనెల 21న నీట్ యూజి పునఃపరీక్షకు హాజరయ్యే విద్యార్థులు తమ హాల్ టికెట్ ఆధారంగా, తమ నివాసం నుండి పరీక్షా కేంద్రానికి, తిరిగి రావడానికి ఏపీఎస్ ఆర్టీసీ వారి ఎక్స్ ప్రెస్, అల్ట్రా పల్లెవెలుగు, పల్లెవెలుగు, మెట్రో ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ బస్సులలో ఉచితంగా ప్రయాణించడానికి అనుమతించడం జరుగుతుందని ప్రకాశం, మార్కాపురం జిల్లాల డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఆర్ సుశీల ఒక ప్రకటనలో తెలియజేశారు. విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా మార్గనిర్దేశం చేయడానికి అన్ని బస్సు స్టేషన్లలో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు. కావున నీట్ యూజి పునఃపరీక్షకు హాజరయ్యే విద్యార్థులు, ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని, తమ హాల్ టికెట్ చూపి, తమ నివాసం నుండి పరీక్షా కేంద్రానికి నిర్ణీత సమయంలోగా చేరుకోవలసినదిగా డిటీసి కోరారు.

# గ్రామాభివృద్ధే లక్ష్యంగా అధికారులకు శిక్షణ

## -రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ కింద ఒకరోజు శిక్షణ కార్యక్రమం

**కందుకూరు పెన్ పవర్, జూన్ 18:**

గ్రామాల సమగ్ర అభివృద్ధికి గ్రామ పంచాయతీ అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని మండల అభివృద్ధి అధికారి పి. రత్నజ్యోతి సూచించారు. రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ (ఆర్‌జీఎస్‌ఏ) కార్యక్రమంలో భాగంగా గురువారం కందుకూరు మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల అభివృద్ధి అధికారి పి. రత్నజ్యోతి మాట్లాడుతూ, గ్రామాల్లో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇంటింటికీ తడి చెత్త, పొడి చెత్త సేకరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. గ్రామాల్లో పరిశుభ్రతను కాపాడేందుకు ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు చెత్త నిర్వహణ వ్యవస్థను పటిష్ఠం చేయాలని పేర్కొన్నారు.

**వర్షాకాలానికి ముందస్తు చర్యలు అవసరం...**

రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులు సూచించారు. కాలువల శుభ్రత, నిల్వ నీటి తొలగింపు, దోమల నివారణ చర్యలు చేపట్టి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ



శిక్షణ కార్యక్రమంలో మండల ఉప అభివృద్ధి అధికారి కే. ఓబులేష్, కార్యాలయ పర్యవేక్షకులు పి. శ్రీనివాసరెడ్డి, స్వచ్ఛ భారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ మెడబలిమి రమణయ్య, స్వర్ణగ్రామం ఉప మండల అభివృద్ధి అధికారి పర్రె శ్రీనివాస్ పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై గ్రామాభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి నిర్వహణ, వ్యర్థాల సేకరణ తదితర అంశాలపై అవగాహన పెంపొందించుకున్నారు.ఈ కార్యక్రమం గ్రామాల అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణ, స్వచ్ఛ భారత్ లక్ష్యాల సాధనకు దోహదపడుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# గంజాయి విక్రేత అరెస్టు

## -1.100 కిలోల గంజాయి స్వాధీనం చేసిన కందుకూరు టౌన్ పోలీసులు

## -మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం కొనసాగుతుంది -డీఎస్పీ బాలసుబ్రమణ్యం



**కందుకూరు పెన్ పవర్, జూన్ 18:**

జిల్లాలో గంజాయి ఇతర మాదక ద్రవ్యాల నిర్మూలనకు పోలీసులు చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా కందుకూరు టౌన్ పోలీసులు కీలక విజయం సాధించారు. గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి 1 కిలో 100 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.అరెస్టైన వ్యక్తిని గుడ్లూరు మండలం ఎరుకలపాలెంకు చెందిన నాగులూరి తిరుపతయ్య గా పోలీసులు గుర్తించారు. ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించారు. ఎస్పీ ప్రత్యక్ష పర్యవేక్షణలో కందుకూరు ఎస్డీపీవో ఆధ్వర్యంలో, కందుకూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.కె. అన్వర్ బాషాకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు నిఘా ఏర్పాటు చేశారు.ఈ క్రమంలో గురువారం గుడ్లూరు రోడ్డులోని కొండముడుసుపాలెం క్రాస్ రోడ్ వద్దఅనుమానాస్పదంగా సంచరిస్తున్న తిరుపతయ్యను గుర్తించిన పోలీసులు అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించారు. పోలీసులను గమనించిన అతడు పరారయ్యేందుకు యత్నించగా సిబ్బంది వెంటాడి పట్టుకున్నారు. అనంతరం అతని వద్ద ఉన్న సంచిని తనిఖీ చేయగా 1 కిలో 100 గ్రాముల గంజాయి లభించింది. దీంతో గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

**యువత భవిష్యత్తుకు మాదక ద్రవ్యాలు ప్రమాదకరం.....**

ఈ సందర్భంగా డీఎస్పీ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు యువత ఆరోగ్యం, విద్య, ఉపాధి అవకాశాలపై తీవ్ర ప్రభావం చూపుతాయని అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం కుటుంబాలతో పాటు సమాజానికీ హానికరమని పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల తయారీ, నిల్వ, రవాణా, విక్రయం లేదా వినియోగంలో పాల్గొనే వారిపై ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో డ్రగ్స్ రహిత వాతావరణం కల్పించేందుకు పోలీసు శాఖ నిరంతరం చర్యలు కొనసాగిస్తోందని స్పష్టం చేశారు.

**ప్రజల సహకారం అవసరం....**

గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతోనే మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలను సమర్థవంతంగా అరికట్టగలమన్నారు. గంజాయి విక్రయాలు, రవాణా, వినియోగంపై ఇకముందు కూడా ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని పోలీసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐ షేక్ అన్వర్ బాషా, టౌన్ ఎస్ఐ పులి శివ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద విద్యార్థుల మరో ప్రభంజనం

పొదిలి, పెన్ పవర్, జూన్ 18,

పొదిలి వివేకానంద విద్యార్థులు మరోసారి తమ సత్తా చాటారు. గురువారం నాడు ప్రకటించిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం అడ్వాన్సుడ్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాల్లో వివేకానంద జూనియర్ కళాశాలకు చెందిన పొదిలి విద్యార్థి షేక్ అహ్మద్ భాష ఎంపీసీ ఇంగ్లీష్ మీడియం గ్రూపులో 1000 మార్కులకు గాను 992 మార్కులు సాధించి, రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంకులో నిలిచారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాల యాజమాన్యం వై వెంకటేశ్వరరావు, కె.వి రమణారెడ్డి లతోపాటు కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది తదితరులు విద్యార్థి అహ్మద్ భాషను ప్రత్యేకంగా అభినందించారు.



# ఓటు మ్యాపింగ్ చేయించుకున్న ఎమ్మెల్యే తాటిపర్తి



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ జూన్ 18**

స్థానిక శాసనసభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ గురువారం బాధ్యతాయుతంగా తన ఓటు మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేశారు.ప్రస్తుతం జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా, ఆయన తన ఓటును మ్యాపింగ్ చేయించుకుని, దానికి సంబంధించిన ఫారాన్ని సంబంధిత బీఎల్‌ఓకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి ఒక్కరు వజ్రయుధమైన తమ ఓటు హక్కును పదిల పరచుకునేందుకు, జాగ్రత్తలు వహించాలని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న యస్ ఐ ఆర్ ప్రక్రియకు సంబంధించి తగు ఆధారాలతో బియల్ ఓ, బి యల్ ఎ లకు సమాచారం అందించి ఓటు హక్కును భద్ర పరచుకోవాలన్నారు.

# ఉదయం 7 నుంచి 11 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేత

**దొనకొండ జూన్ 18 పెన్ పవర్**



మండల కేంద్రంలో స్థానిక విద్యుత్ విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా 19 - 6 - 2026 శుక్రవారం దొనకొండ పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లుగా దొనకొండ మండల విద్యుత్ శాఖ ఏఈ షేక్ నాగూర్ షరీఫ్ ఒక ప్రకటనలో తెలిపారు కావున విద్యుత్ వినియోగదారులు రైతులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకొని విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సర్ ప్రక్రియ వెరిఫికేషన్ లో పాల్గొన్న కూటగుళ్ళ మహబూబ్ బాషా



**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 18**

కేంద్ర రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్ కార్యక్రమంలో భాగంగా గురువారం వెరిఫికేషన్ ప్రక్రియను మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు కూటగుళ్ల మహబూబ్ బాషా పరిశీలించారు కనిగిరి శాసనసభ్యులు ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్ సూచనలతో బూత్ నంబర్లు 85,81 లోని బిఎల్ఓ లు మౌనిక రాజశేఖర్ లతో సమావేశమై ఎన్యూమరేషన్ కార్యక్రమం పురోగతి, ఓటర్ల వివరాల సేకరణ తదితర అంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా కొత్త ఓటర్లు గుర్తింపు, అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు నమోదు చేయడం, ఇంటింటికి వెళ్లి సమాచార అంశాలపై చర్చించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ సమాజానికి కీలకమైందని , ప్రతి ఒక్కరూ తమ వివరాలను సరిచూసుకొని అవసరమైన మార్పులు చేర్పులు చేసుకోవాలని తెలిపారు ప్రజలు ఎన్నికల సంఘం సూచనలను పాటిస్తూ బిఎల్వో లకు సహకరించాలని సూచించారు.

## ఎస్సై వెంకటేశ్వరరెడ్డిని సన్మానించిన టిడిపి నాయకులు




**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 18**

సి ఎస్ పురం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు స్వీకరించిన పి వెంకటేశ్వరరెడ్డిని గురువారం టిడిపి నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పెద్దరాజుపాలెం గ్రామానికి చెందిన దర్శి ఆదినారాయణ, వెంకటాయచెరువు గ్రామానికి చెందిన యరగొర్ల సీతారామయ్య, ఏ కొత్తపల్లి గ్రామానికి చెందిన షేక్ నాగూర్ వలి, చెర్లోపల్లి గ్రామానికి చెందిన మాజీ మండల ఐటీడీపీ కోఆర్డినేటర్ మాదినేని శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అదుపు తప్పి బోల్తా పడిన కారు..





**పెద్దారవీడు పెన్ పవర్ జూన్ 18**

మండలంలో గురువారం ఒక కారు అదుపు తప్పి బోల్తా పడిన ఘటనలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు.స్థానికులు వివరాల ప్రకారం... పెద్దారవీడు మండలం మద్దలకట్ట గ్రామానికి చెందిన పోతిరెడ్డి రమణారెడ్డి తన వ్యక్తిగత పనుల నిమిత్తం మార్కాపురం వెళ్లారు. పని ముగించుకుని తిరిగి స్వగ్రామానికి వస్తున్న క్రమంలో, మండలంలోని తోకపల్లి గ్రామం సమీపంలోకి రాగానే ఒక్కసారిగా కారు అదుపు తప్పింది. వేగంగా ఉన్న కారు రోడ్డు పక్కకు దూసుకెళ్లి బోల్తా పడింది.ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న పోతిరెడ్డి రమణారెడ్డితో పాటు, కారులో ప్రయాణిస్తున్న ఆయన తల్లి పోతిరెడ్డి గాలెమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే గమనించిన స్థానికులు, దారి వెంబడి వెళ్లే వాహనదారులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు.స్థానికులు తక్షణమే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. తీవ్రంగా గాయపడిన రమణారెడ్డి, గాలెమ్మలను చికిత్స నిమిత్తం మార్కాపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు.

# పట్టాభి రామస్వామి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలి

**హనుమంతరాయుని పల్లెలో జరిగిన పట్టాభి రామస్వామి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాల్లో పాల్గొన్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి.**

**స్వామివారికి పట్టు వస్త్రాలు, నవధాన్యాలు, సమర్పించిన ముత్తుముల.**

**ఆలయ అభివృద్ధికి 2 లక్షల 50 వేలు విరాళంఅందజేసిన అశోక్ రెడ్డి.**

**కొమరోలు పెన్ పవర్ జూన్ 18**

పట్టాభి రామస్వామి కరుణాకటాక్షాలు గిద్దలూరు నియోజకవర్గం లోని ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి స్వామివారిని ప్రార్థించారు. కొమరోలు మండలం కొమరోలు పంచాయతీలోని హనుమంతరాయుని పల్లెలో గత మూడు రోజులుగా పట్టాభి రామస్వామి, పోలేరమ్మ పోతురాజు నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. గురువారం నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక రెడ్డి విగ్రహ ప్రతిష్ట ,ధ్వజ ప్రతిష్ట, హోమం తదితర పూజా కార్యక్రమాలలో దంపతుల సమేతంగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఆయన ఆలయ అభివృద్ధికి రెండు లక్షల 50 వేల రూపాయలు నగదును విరాళంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు అందజేశారు. స్వామివారికి పట్టు వస్త్రాలు, నవధాన్యాలు, తలంబ్రాలు మంగళసూత్రం సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. ఆ సందర్భంగా గ్రామానికి వచ్చిన శాసనసభ్యులు అశోక్ రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు గ్రామ వెలుపల మేళ తాళాలతో స్వాగతం పలికి, శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి, మేళతాళాలతో భారీ ఊరేగింపుగా ఆలయం వద్దకు చేర్చారు. ఆలయం వెలుపల వేద పండితులు పూర్ణకుంభంతో వేద ఆశీర్వాద వచనం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ, హనుమంతరాయనిపల్లి తన స్వగ్రామం అని ,తన స్వగ్రామంలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమని తెలిపారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణ వలన గ్రామంతో పాటు కొమరోలు మండలం, గిద్దలూరు నియోజకవర్గంలోని



ప్రజలందరి మధ్య ఐక్యత, సోదర భావం పెంపొందుతుందని అన్నారు. పట్టాభి రామస్వామి తోపాటు గ్రామదేవతల ఆశీర్వచనాలతో, కృపాకటాక్షాలతో గిద్దలూరు నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని దేవుని ప్రార్థిస్తూ, కొమరోలు మండలం అన్ని రంగాలలో మరింత అభివృద్ధి చెందేలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

ఆ గ్రామానికి చెందిన గిద్దలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ , గిద్దలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు షేక్ హసీనా



ఇంటికి వెళ్లగా, హసీనా ముత్తుముల అశోక్ రెడ్డికి శాలువా పూల పూలమాలతో ఘనంగా సన్మానించి తేనేటి విందు ఏర్పాటు చేశారు.ఆ కార్యక్రమంలో కొమరోలు మండల సహకార సంఘం అధ్యక్షులు ముత్తుముల సంజీవరెడ్డి ,కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వీరం రెడ్డి శంకర్ రెడ్డి. గిద్దలూరు మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, డైరెక్టర్లు షేక్ హసీనా, బీజ్జాల తిరుమలరెడ్డి, కొమరోలు వార్డు మెంబర్ షేక్ సుభాని, బాదినేనిపల్లి యూనిట్ ఇన్చార్జి ముత్తుముల ఎల్లారెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లికార్జునరెడ్డి, జాజం వెంకటరమణ, పేరాల లక్ష్మీ నరసయ్య, శ్రీనివాస చౌదరి, తదితర నేతలు అధిక సంఖ్యలో కార్యకర్తలు, మండలంలోని పలు గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు, హనుమంతరాన్ని పల్లి గ్రామానికి చెందిన పట్టాభి రామస్వామి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**- ప్రకాశం జిల్లాలో 1,821 విద్యార్థుల కోసం 6 పరీక్షా కేంద్రాలు సిద్ధం**





**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 18**

జిల్లాలో ఈ నెల 21న నిర్వహించనున్న జాతీయ స్థాయి నీట్ పరీక్షను సక్రమంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, అధికారులను ఆదేశించారు. నీట్ పరీక్ష సక్రమ నిర్వహణపై గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ రాజాబాబు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారితో కలసి రెవెన్యూ, బ్యాంకు పోలీస్, పోస్టల్, విద్యా, వైద్య, అగ్నిమాపక, ప్రజా రవాణా, విద్యుత్ తదితర శాఖల అధికారులతో పాటు చీఫ్ సూపరింటెండెంట్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ఈ నెల 21న జరగనున్న జాతీయ స్థాయి నీట్ యుజి పరీక్షకు జిల్లాలో మొత్తం 6 పరీక్షా కేంద్రాల్లో 1,821 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారన్నారు. మధ్యాహ్నం 02 రెండు గంటల నుంచి సాయంత్రం 05.15 గంటల వరకు పరీక్ష ఉంటుందని, పీడబ్ల్యూ విద్యార్థులకు 6.20 గంటల వరకు పరీక్ష సమయం ఉంటుందన్నారు. పరీక్ష జరిగే ప్రతి కేంద్రంలో తగిన భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, బయోమెట్రిక్ హాజరు వంటి చర్యలు కట్టుదిట్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష నిర్వహణ రోజున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలను చోటు చేసుకోకుండా పరీక్షా కేంద్రాలు, వాటి చుట్టుపక్కల అవసరమైన బందోబస్తు చర్యలు పటిష్టంగా అమలు చేయలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు పోలీస్ శాఖ ద్వారా చేపట్టాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో అవసరమైన పూర్తి సిబ్బందిని ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారులు ఆదేశించారు. విద్యార్థులకు సకాలంలో రవాణా సౌకర్యం కల్పించేలా ప్రజా రవాణా శాఖ ద్వారా పరీక్ష కేంద్రాల రూటులలో ప్రత్యేక బస్సులు నడపాలన్నారు. పరీక్షకు హాజరగు విద్యార్థులకు ఆర్టీసి బస్సులలో ఉచితంగా ప్రయాణించేలా సదుపాయం కల్పించినందున, అందుకనుగుణంగా ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా కలెక్టర్, ఆర్టిసి అధికారులను ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా ఉండేలా విద్యుత్ శాఖకు, వైద్య శిబిరంతో పాటు అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని వైద్య శాఖకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అగ్నిమాపక శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, పోస్టల్ శాఖ పరీక్షా పత్రాల రవాణా, భద్రత విషయంలో జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. బ్యాంకుల్లో పరీక్షా పత్రాల భద్రం, ప్రశ్నాపత్రాల స్వీకరణ, స్టోరేజ్, ఉపసంహరణ, పరీక్షా కేంద్రాలకు తరలింపు, పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, ప్రాథమిక సౌకర్యాల కల్పన, పరీక్షా నిర్వహణ వంటి అంశాలు ప్రతి దశలోను ప్రభుత్వ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించేలా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో విజయవంతంగా నీటి పరీక్ష నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక కృషి చేయాలని జిల్లా కలెక్టర్, అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డీఆర్వో మాధురి, ఒంగోలు ఆర్డిఓ చంద్రశేఖర్ నాయుడు, డీఈవో రేణుక , డీఎంహెచ్ఓ డా. వెంకటేశ్వర రావు, ఆర్ టి సి ఆర్ ఎం సత్యనారాయణ, నీట్ పరీక్ష సిటీ కోఆర్డినేటర్ ఎం. మనీష్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోటవీధి ఉర్దూ స్కూల్ పునర్నిర్మాణం చేయాలి

**- ముస్లిం సంఘాల డిమాండ్**



**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 18**

జిల్లా కేంద్రమైన ఒంగోలు నగరం లోని కోటావీధి ఉర్దూ పాఠశాలను పునర్నిర్మాణం చేయాలని ముస్లిం సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం కోట వీధి లో గల ఉర్దూ పాఠశాల స్థలాన్ని ముస్లిం సంఘాల నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా మూతవేసి అనంతరం ఉర్దూ పాఠశాల భవనాన్ని రిపేర్ల పేరుతో నేలమట్టం చేసారని పేర్కొన్నారు. ముస్లిం సంఘాలు అనేక పర్యాయాలు ఉర్దూ పాఠశాల పునర్నిర్మాణం విషయాన్ని అధికారుల దృష్టి కి తీసుకెళ్లినా ఎటువంటి స్పందనా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ద్వితీయ భాషగా ఉర్దూ ను గుర్తించినప్పటికీ జిల్లా కేంద్రం లో ఒక్క ఉర్దూ స్కూల్ లేకపోవడం ఉర్దూ పట్ల పాలకుల చిత్తశుద్ధి ని తెలియచేస్తుందని తెలిపారు. దాదాపు తొంభై సంవత్సరాల చరిత్ర కలిగిన కోటవీధి “మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్” ఉర్దూ స్కూల్ తిరిగి అదే ప్రదేశంలో నిర్మించాలని మైనారిటీ సమూహాలు ఎక్కువగా నివసించే కోటవీధి, ఇస్లాం పేట, రంగుతోట ప్రాంతాల మద్యలో అందరికీ అందుబాటులో ఉండే స్కూల్ స్థలం ప్రైవేట్ వ్యక్తుల భాగస్వామ్యం తో వాణిజ్య నిర్మాణం చేపట్టాలనే ప్రభుత్వ ఆలోచనలు విరమించుకోవాలని కోరారు. తిరిగి మైనారిటీ గురుకుల పాఠశాల విధంగా హాస్టల్, గ్రంథాలయం వసతి తో ముస్లిం ప్రజానీకానికి అందుబాటులో తీసుకుని రావాలని కోరారు. అన్నీ మౌలిక సదుపాయాలు కల్పించి ఉర్దూ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేపట్టడం ద్వారా పేద ముస్లిం విద్యార్థులకు మేలు చేసినవారవుతారని విజ్ఞప్తి చేశారు. ఒంగోలు నగరంలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా ఉన్న మైనారిటీ విద్యార్థులకు ఉర్దూ మాధ్యమంలో చదువుకునే అవకాశం దొరుకుతుందని పేర్కొన్నారు. ఈ స్థలాన్ని ఉర్దూ స్కూల్ గానే కొనసాగించాలని మునిసిపల్ కార్పొరేషన్ అధికారులను కోరుతూ కోటావీధి వీధిలోని ఉర్దూ స్కూల్ స్థలాన్ని ముస్లిం సంఘాలు పరిశీలించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు షేక్ సైదా, ముస్లిం నాయకులు నాయకులు నవ్యాంధ్రప్రదేశ్ ముస్లిం మైనారిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా , పఠాన్ కరిముల్లా ఖాన్,ముస్లిం సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ మహమ్మద్ రఫీ, షేక్ అబ్దుల్ రవూఫ్,మహమ్మద్ రఫీ గోల్డ్, ఆవాజ్ కమిటి సయ్యద్ హుస్సేన్,ఖాదర్ వలి, హదాయతుల్లా, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల హక్కుల సాధన కోసం ఉద్యమం సిద్ధంగా ఉండాలని ఏపీ జెఏసి అమరావతి ప్రకాశం జిల్లా చైర్మన్ పిన్నిక మధుసూదన్ రావు పిలుపు





**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 18**

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని,అలా కాని పక్షంలో ఉద్యోగులు తమ హక్కుల సాధన కోసం

ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని ఏపీ జెఏసి అమరావతి ప్రకాశం జిల్లా చైర్మన్ పిన్నిక మధుసూదన్ రావు పిలుపునిచ్చారు. గురువారం ఉద్యోగులను ఉద్యమానికి సన్నద్ధం చేసే కార్యక్రమంలో భాగంగా జేఏసీ జిల్లా చైర్మన్ మధుసూదన్ రావు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ తో పాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో సన్నాహక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మధుసూదన్తో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన డిఏ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు మహిళలకు రెండు సంవత్సరాలు చైల్డ్ కేర్ లీవ్ అమలు చేయాలన్నారు సిపిఎస్ పెన్షన్ విధానం రద్దుచేసి ఓపిఎస్ పెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అమరావతి జిల్లా నాయకులు ఊతకోలు శ్రీనివాసరావు సత్యసాయి శ్రీనివాస్,రాజు, ప్రశాంత్, రాజేష్, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం: ఎంపీడీఓ ఈశ్వరమ్మ



**కొనకనమిట్ల పెన్ పవర్ జూన్ 18 ;**

కొనకనమిట్ల మండలంలోని గార్లదిన్నె పంచాయతీ పరిధిలో ఉన్న వెలుగొండ గురుకుల పాఠశాలలో గురువారం “యోగాంధ్ర” కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ ఈశ్వరమ్మ మాట్లాడుతూ యోగా సాధనతో శారీరక,మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు జీవనశైలి వ్యాధులను దూరం చేసుకోవచ్చని అన్నారు.ప్రతి ఒక్కరూ నిత్యం యోగా చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చని సూచించారు.విద్యార్థులు,అధికారులు కలిసి వివిధ యోగా ఆసనాలను ప్రదర్శించారు.యోగా వల్ల ఏకాగ్రత పెరగడం,ఒత్తిడి తగ్గడం,శారీరక దృఢత్వం మెరుగుపడడం వంటి ప్రయోజనాలను వివరించారు.అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమాలను విజయవంతం చేయాలని అధికారులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కిషోర్ కుమార్ రెడ్డి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్,మండల స్థాయి అధికారులు,సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యకు అనుభవజ్ఞులైన అధ్యాపకులే బలం

## -ప్రతి విద్యార్థి విజయమే లక్ష్యంగా శ్రీ సంస్కృతి స్కూల్ -చైర్మన్ కొంకా చంద్రశేఖర్












**కందుకూరు పెన్ పవర్, జూన్ 18:**
విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో అనుభవజ్ఞులైన అధ్యాపకుల పాత్ర అత్యంత కీలకమని శ్రీ సంస్కృతి స్కూల్ చైర్మన్ కొంకా చంద్రశేఖర్ అన్నారు. నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో తమ విద్యాసంస్థలో ప్రతి సబ్జెక్టుకు ప్రత్యేక నైపుణ్యం, అనుభవం కలిగిన అధ్యాపకులను నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీ సంస్కృతి స్కూల్‌లో పనిచేస్తున్న అధ్యాపక బృందం ఉన్నత అర్హతలు, విస్తృత బోధనా అనుభవం కలిగి విద్యార్థులకు ఉత్తమ విద్యా మార్గదర్శకత్వం అందిస్తోందని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసి వారిని ఉన్నత శిఖరాలకు చేర్చడమే తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. విద్యా నాణ్యతను మరింత పెంపొందించేందుకు ఇటీవల కేరళ రాష్ట్రానికి చెందిన ప్రతిభావంతులైన ఉపాధ్యాయులను కూడా నియమించినట్లు తెలిపారు. వారి అనుభవం, వినూత్న బోధనా విధానాలు విద్యార్థుల అభ్యాస నైపుణ్యాలను మెరుగుపరచడంతో పాటు విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తాయని వివరించారు. విద్యతో పాటు విలువల పెంపుదల కేవలం పాఠ్యాంశాల బోధనకే పరిమితం కాకుండా విద్యార్థుల్లో నైతిక విలువలు, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చైర్మన్ చంద్రశేఖర్ తెలిపారు. ప్రతి విద్యార్థిలోని ప్రత్యేక ప్రతిభను గుర్తించి, దానిని అభివృద్ధి చేసే దిశగా అధ్యాపక బృందం నిరంతరం కృషి చేస్తోందన్నారు. కలలను విజయాలుగా మార్చే విద్యా వాతావరణం విద్యార్థుల కలలను సాకారం చేసే సానుకూల విద్యా వాతావరణాన్ని శ్రీ సంస్కృతి స్కూల్‌లో రూపొందించినట్లు కొంకా చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఆధునిక బోధనా విధానాలు, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, విలువలతో కూడిన విద్య ద్వారా ప్రతి విద్యార్థిని సమాజానికి ఆదర్శ పౌరుడిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్న శ్రీ సంస్కృతి స్కూల్, నాణ్యమైన విద్యకు చిరునామాగా నిలుస్తూ ప్రాంతంలో ప్రత్యేక గుర్తింపు పొందుతోందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థుల భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేస్తూ ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేస్తోందని చైర్మన్ కొంకా చంద్రశేఖర్ వెల్లడించారు.

# విశాఖను మద్యం సముద్రంగా మారుస్తారా?

### - జీవో 362 ప్రతుల దగ్ధం




**విశాఖపట్నం, పెన్ పవర్ జూన్ 18**
విశాఖ, సూర్యలంక బీచ్‌లలో మద్యం అమ్మకాలకు అనుమతిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 362ను నిరసిస్తూ ఐద్వా జగదాంబ జోన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం పందిమెట్ట వద్ద జీవో ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఆర్.ఎన్. మాధవి, జోన్ నాయకులు కె.మణి, ఆర్.వరలక్ష్మి మాట్లాడుతూ బీచ్ ప్రాంతాల్లో మద్యం విక్రయాలు మహిళల భద్రతకు ముప్పుగా మారతాయని ఆందోళన వ్యక్తం చేశారు. జీవో 362ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే "మద్యం తాగితే తప్పేంటి?" అన్న ఎంపీ భరత్ వ్యాఖ్యలను ఖండిస్తూ, వెంటనే క్షమాపణ చెప్పాలని కోరారు. ప్రభుత్వం జీవోను ఉపసంహరించుకోకపోతే ప్రజా సంఘాలతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సత్యవతి, భవాని, మల్లీశ్వరి, గౌరమ్మ, లక్ష్మి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణకు శాఖల సమన్వయం అవసరం



**విశాఖపట్నం, పెన్ పవర్ జూన్ 18**
బాలల హక్కుల పరిరక్షణ కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ వేటుకూరి ఏవీఎస్ సూర్యనారాయణ రాజు సూచించారు. గురువారం విశాఖ కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. పోక్సో కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు చర్యలు చేపట్టాలని, భిక్షాటన చేసే పిల్లలు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. అలాగే విద్యార్థులు డ్రాప్‌అవుట్ కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కమిషన్ సభ్యుడు ఎం. గంగ సూర్యనారాయణ మాట్లాడుతూ జిల్లాల్లో బాలల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కమిషన్ కృషి చేస్తోందన్నారు. సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. అనంతరం కమిషన్ ఛైర్మన్, సభ్యుడు బాలికల, బాలుర ప్రభుత్వ బాలల గృహాలను సందర్శించి పిల్లలకు అందుతున్న సేవలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు.


# ఇంటింటికీ 24 గంటల నాణ్యమైన తాగునీరు లక్ష్యంగా జీవీఎంసీలో శిక్షణ

**విశాఖపట్నం, పెన్ పవర్ జూన్ 18**
అమృత్ 2.0 పథకంలో భాగంగా "కొళాయి నుంచే తాగునీరు" కార్యక్రమం అమలుపై మూడు రోజుల రాష్ట్రస్థాయి శిక్షణ గురువారం జీవీఎంసీ పాత కౌన్సిల్ హాలులో ప్రారంభమైంది. జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్.ఎస్. వర్మ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ, ప్రతి ఇంటికి రోజంతా సురక్షితమైన, నాణ్యమైన తాగునీటిని అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. పట్టణ స్థానిక సంస్థల అధికారులు, ఇంజనీర్లు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నిర్వహణ విధానాలపై అవగాహన పెంపొందించుకోవడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. శిక్షణలో నిరంతర తాగునీటి సరఫరా వ్యవస్థలు, నీటి నష్టాల నివారణ, వ్యయ నియంత్రణ, పర్యవేక్షణ వ్యవస్థల నిర్వహణ, సామర్థ్యాభివృద్ధి అంశాలపై నిపుణులు వివరించారు. జూన్ 20 వరకు కొనసాగే ఈ కార్యక్రమంలో మాధవధార పర్యవేక్షణ కేంద్రం, గాజువాక నీటి శుద్ధి కేంద్రాలకు క్షేత్రస్థాయి పర్యటనలు కూడా నిర్వహించనున్నారు.



# ఫాంటసీ అడ్వెంచర్ చిత్రం నాగబంధం - హీరో విరాట్ కర్ణ

### - అనంతపద్మనాభస్వామి భారీ ప్రతిమతో ఒంగోలు నగరంలో శోభాయాత్ర







**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు జూన్ 18**
భారతదేశంలోని ప్రాచీన విష్ణుదేవాలయాల రహస్యాలు, నిధులు వంటి అంశాలపై రూపొందించిన భారీ పాన్ ఇండియా తెలుగు ఫాంటసీ అడ్వెంచర్ చిత్రం నాగబంధం అని చిత్ర హీరో విరాట్ కర్ణ పేర్కొన్నారు. నాగబంధం సినిమా ప్రచారంలో భాగంగా సినిమా బృందం బుధవారం రాత్రి ఒంగోలు చేరుకున్నారు. సినిమా ప్రచారం కొత్త తరహాలో నిర్వహించారు. అనంతపద్మనాభస్వామి భారీ ప్రతిమతో ఒంగోలు నగరంలోని సివిఎన్ క్లబ్ సర్కిల్ వద్ద శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ శోభాయాత్రలో మహిళలు యువత అధిక సంఖ్యలో పాల్గొని నృత్య ప్రదర్శన నిర్వహించారు. చిత్ర హీరో విరాట్ కర్ణ, ఇతర చిత్ర బృంద సభ్యులు మాట్లాడుతూ, కిషోర్ అన్నపురెడ్డి, నిషిత నాగిరెడ్డి లు నిర్మాతలుగా రూపొందించిన ఈ చిత్రం జూలై 3వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్నదని అన్నారు. అభిషేక్ నామా దర్శకత్వం వహించిన ఈ చిత్రం కేరళలలోని అనంతపద్మనాభస్వామి దేవాలయ సంపద ఇతివృత్తంగా సాగుతుందని అన్నారు. అభిషేక్ పిక్చర్స్, ఎన్ఐకె స్టూడియో పతాకంపై నిర్మితమైన నాగబంధం...ది సీక్రెట్ ట్రెజర్ అనే ట్యాగ్ లైన్ తో రూపొందించిన ఈ యాక్షన్ అడ్వెంచర్,ఫాంటసీ, మైథలాజికల్ థ్రిలర్ అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తుందని విరాట్ కర్ణ తెలిపారు. భారీ వీఎఫ్ఎక్స్, అద్భుతమైన సెట్స్ లో ఐదు భాషల్లో చిత్రీకరించిన నాగబంధం టీజర్ కి మంచి స్పందన లభించిందని చిత్రం కూడా ఇదే స్థాయిలో విజయం సాధిస్తుందని విరాట్ కర్ణ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రేక్షులు సినిమా హాల్ కు వచ్చి తమ చిత్రాన్ని చూడాలని కోరారు. ఈ చిత్రంలో హీరోయిన్ లు గా నభా నటాషా, ఐశ్వర్య మీనన్ నటిస్తారని తెలిపారు.

# సి ఎస్ పురం లో నేడు గ్రీవెన్ సెల్ ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డిఓ టి అజయ్ కుమార్





**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 18**
ప్రజల భూ సంబంధిత సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్య భూ పరిపాలన కమిషనర్ ఆధ్వర్యంలో చేపట్టిన "ఒక నెల - ఒక నియోజకవర్గం -నాలుగు పర్యటనలు" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నిర్వహించనున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ఏర్పాట్లను కనిగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి తోట అజయ్ కుమార్ గురువారం పరిశీలించారు. మండల కేంద్రంలోని ఆర్ఎంఎస్ ఫంక్షన్ హాల్ లో నేడు జరుగనున్న కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను ఆయన క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కూర్చునే ఏర్పాట్లు, వినతుల స్వీకరణ కౌంటర్లు, సమావేశ వేదిక తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమం సజావుగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ విజయ సునీత, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొంటారని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని రైతులు, ప్రజలు తమ భూ సమస్యలకు సంబంధించిన పూర్తి ఆధారాలు, పత్రాలతో హాజరై వినతులు సమర్పించాలని సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమాలలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ కె ధర్మ తేజ, డిప్యూటీ తాసిల్దార్ హర్షవర్ధన చారి,ఆర్ ఐ సురేష్, వీఆర్వోలు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టాభి రామస్వామి ఆలయ అభివృద్ధికి లక్ష రూపాయలు విరాళంగా అందజేసిన వైసిపి నేతలు

### హనుమంతరాయుని పల్లెలో జరిగిన పట్టాభి రామస్వామి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలలో పాల్గొన్న కొమరోలు మండలం వైసిపి నాయకులు



**కొమరోలు పెన్ పవర్ జూన్ 18**
కొమరోలు మండలం కొమరోలు పంచాయతీలోని హనుమంతరాయుని పల్లెలో నూతనంగా ఏర్పాటు చేసిన పట్టాభిరామస్వామి ఆలయ నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలలో గురువారం కొమరోలు సభ్యులు జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు, మండల వైసీపీ సీనియర్ నాయకులు నాదెళ్ల వెంగయ్య చౌదరి, బసువు పల్లె మాజీ సర్పంచ్ అంబటి భూపాల్ రెడ్డి, వైసిపి జిల్లా ప్రచార కమిటీ సమన్వయకర్త చదుళ్ళ వెంకటరమణారెడ్డి తదితర నేతలు పాల్గొని ఆలయ అభివృద్ధి కి లక్ష రూపాయలు విరాళం అందజేశారు. హనుమంతరావు పల్లెలో పట్టాభి రామస్వామి నూతన ఆలయ ,పోతురాజు, పోలేరమ్మ విగ్రహ ధ్వజ ప్రతిష్ట వేడుకలు గత మూడు రోజులుగా ఘనంగా నిర్వహిస్తున్నారు. కాగా గురువారం హనుమంతరాయుని పల్లె గ్రామానికి వెళ్ళిన జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు, మండల వైసిపి సీనియర్ నాయకులు నాదెళ్ల వెంకయ్య చౌదరి ,మండల పరిషత్ ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి, బసువు పల్లె మాజీ సర్పంచ్ అంబటి భూపాల్ రెడ్డి, ఎంపీటీసీ లు ఎస్ఎం సుహాని ,ఎం తిరుపతి రాజు, జాజం వెంకటరమణ, సారే సుజాత, వైసీపీ కొమరోలు మండల కన్వీనర్ మేరిగ రవికుమార్, వైసీపీ జిల్లా ప్రచార కమిటీ సమన్వయకర్త చెదుళ్ళ వెంకటరమణారెడ్డి, మండల వైసీపీ నాయకులు గోల్కొండ అబ్దుల్ సుభాన్, ఉల్లాపు రామచంద్రుడు, ఎర్రిబోయిన శ్రీరాములు, చింతలపల్లి మాజీ సర్పంచ్ సారే జనార్దన్ నాయుడు, తదితర నేతలు ,కార్యకర్తలు పట్టాభి రామస్వామి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట పూజ వేడుకల కార్యక్రమాలలో పాల్గొని మండలంలోని ప్రజలందరూ పట్టాభి రామస్వామి కరుణాకటాక్షాలతో సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్ధించారు .అనంతరం ఆలయ అభివృద్ధికి లక్ష రూపాయలు విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆ కార్యక్రమాలు హనుమంతరాయునిపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నేతలు కార్యకర్తలు ప్రజలు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన సేవలందించాలి

**డిఎల్డిఓ కె శ్రీనివాసరెడ్డి**



**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 18**

ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో, పారదర్శకంగా అందేలా సచివాలయ సిబ్బంది కృషి చేయాలని కనిగిరి డివిజనల్ అభివృద్ధి అధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ కె. శ్రీనివాసరెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని సి ఎస్ పురం స్వర్ణ గ్రామ సచివాలయాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా సందర్శించి రికార్డులు, సేవల అమలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా సచివాలయంలో నిర్వహిస్తున్న పలు ప్రభుత్వ కార్యక్రమాల పురోగతిని సమీక్షించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. సిబ్బంది అందరూ సమయానికి విధులకు హాజరై ప్రజలకు అందుబాటులో ఉండాలని, వారి సమస్యలను వేగంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సచివాలయానికి వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి మెరుగైన సేవలు అందించాలని సూచించారు. వాట్సాప్ గవర్నెన్స్, యూఎఫ్ఎస్ మిస్సింగ్ డేటా, పెండింగ్ లో ఉన్న సర్వేలు, తల్లికి వందనం పథకం, అక్షరాంధ్ర నమోదు ప్రక్రియ, తల్లికి వందనం ఎన్పీసీఐ లింకింగ్ పెండింగ్ అంశాలపై ఆయన ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. అలాగే గ్రామపంచాయతీ పరిధిలో ఇంటి పన్నుల వసూళ్ల పురోగతిని పరిశీలించి లక్ష్యాల మేరకు వసూళ్లు చేపట్టాలని సూచించారు. యోగాంధ్ర కార్యక్రమం అమలుపై కూడా సమీక్షించి ప్రజల్లో యోగా పట్ల అవగాహన కల్పించాలని సూచించారు గ్రామాల్లో పని చేస్తున్న హరిత రాయబారులకు గౌరవ వేతనం చెల్లించాలని ఆదేశించారు ఐవిఆర్ఎస్ కాల్స్ పై ప్రజల నుండి 100% సానుకూల స్పందన వచ్చే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి ప్రతాపరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో బ్రహ్మానందరెడ్డి, స్వర్ణ గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ఎస్ఐఆర్ పై అవగాహన సదస్సు



**కురిచేడు జూన్ 18 పెన్ పవర్ :**

మండల కేంద్రంలో స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ ఎస్ఐఆర్ కార్యక్రమం పై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం మీడియా సమావేశంలో రాష్ట్ర కేకేసి అధ్యక్షులు దర్శి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పై వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ వచ్చాడు మండల ప్రజలు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాటి పరిష్కారంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కురిచేడు మండలంలో గతంలో వేలాదిమందికి ఉపాధి కల్పించిన పప్పులు మిల్లులను తిరిగి ప్రారంభించడంలో ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదా అన్నారు. మండలంలోని ప్రధాన రహదారులు గ్రామీణ రోడ్ల అధ్వానంగా మారే ప్రజల విద్యార్థులు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే అర్హులైన వృద్ధులు వితంతువులు కొత్తగా ఒక పెన్షన్ కూడా మంజూరు కాకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వైసీపీఎస్సీ నాయకులు ఖమ్మంపాడు దేవస్థానం ఖమ్మంపాటి వెంకటయ్య కుటుంబ సభ్యులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి కాంగ్రెస్ పార్టీ కండుకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కురిచేడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ చిన్న మీ రావాలి జిల్లా పిసిసి ప్రధాన కార్యదర్శి కాటం రమణారెడ్డి దర్శి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగ అధ్యక్షులు షేక్ పెదకాదర్ భాష ముల్ల ఖాదర్ బాషా కంభంపాటి దేవసహాయం కంభంపాటి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# రూ.5 లక్షల ప్రమాద భీమా చెక్కు అందించిన ఎమ్మెల్యే దామచర్ల

**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు జూన్ 18**

కొత్తపట్నం గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు, తాటిచెట్టు మీద నుండి పడి మరణించిన యాకసిరి వెంకటేశ్వర్లు కుటుంబానికి మంజూరైన రూ.5, లక్షలు ప్రమాద భీమా చెక్కు ను ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు అందజేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు సింగిరి శ్రీను, పురిణి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పొగాకు రైతులకు అండగా సీఎం చంద్రబాబు

## -గిట్టుబాటు ధరపై ప్రత్యేక సమీక్ష

## -పొగాకు బోర్డు అధికారులు, వ్యాపారులు, ప్రజాప్రతినిధులతో కీలక సమావేశం







**కందుకూరు పెన్ పవర్, జూన్ 18**

రాష్ట్రంలోని పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారు. పొగాకు మార్కెటింగ్, ధరలు, రైతులకు గిట్టుబాటు కల్పించడం వంటి అంశాలపై గురువారం ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పొగాకు బోర్డు అధికారులు, వ్యాపార సంస్థల ప్రతినిధులు, ప్రకాశం జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశంలో ముందుగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి క్షుణ్ణంగా తెలుసుకున్నారు. పొగాకు ధరలు, కొనుగోళ్లలో జాప్యం, వేలం ప్రక్రియలో ఎదురవుతున్న ఇబ్బందులపై చర్చించారు. రైతులకు నష్టం జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**కిలో ధర రూ.200 కంటే తగ్గొద్దు...**

పొగాకు రకం ఏదైనా రైతులకు కనీస గిట్టుబాటు ధర లభించేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఏ పరిస్థితుల్లోనూ కిలో ధర రూ.200 కంటే తగ్గకుండా కొనుగోళ్లు జరగాలని సూచించారు. నోబిడ్లు, లోబిడ్లకు తావు లేకుండా వేలం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. రైతులు మార్కెట్‌కు తీసుకువచ్చిన ప్రతి బేలును కొనుగోలు చేయాలని, వేలం కేంద్రాల నుంచి తిరిగి తీసుకెళ్లే పరిస్థితి రాకూడదని వ్యాపారులకు సూచించారు. వేలం సమయంలో అన్ని కంపెనీల ప్రతినిధులు తప్పనిసరిగా హాజరై కొనుగోళ్లలో పాల్గొనాలని పేర్కొన్నారు.

**రైతులకు నష్టం జరగకూడదు...:** ఈ ఏడాది పొగాకు రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా అధికారులు, వ్యాపారులు మానవీయ కోణంలో ఆలోచించి సహకరించాలని సీఎం కోరారు. గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పొగాకు రైతులను ఆదుకున్న విషయాన్ని గుర్తు చేస్తూ, ప్రస్తుతం కూడా రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అనధికారికంగా పొగాకు కొనుగోళ్లు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే అరెస్టులు కూడా చేస్తామని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాల విషయంలో ప్రభుత్వం రాజీపడదని స్పష్టం చేశారు.

**మార్కెట్ స్థిరీకరణకు చర్యలు...:** రాబోయే సంవత్సరాల్లో మార్కెట్ పరిస్థితులను ముందుగానే అంచనా వేసి ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించడంతో పాటు పొగాకు మార్కెట్ స్థిరీకరణ కోసం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని నిర్ణయించారు.

రైతుల సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లేందుకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు పొగాకు బోర్డు ప్రతినిధులు, రైతు నాయకులతో కలిసి ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులు, ఉన్నతాధికారులను కలవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**ప్రజాప్రతినిధుల హాజరు...:** ఈ సమావేశంలో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, అచ్చెన్నాయుడు, డోలా బాలవీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యేలు ఇంటూరి నాగేశ్వరరావు, దామచర్ల జనార్ధన్, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, మాజీ ఎమ్మెల్యే దివి శివరాం, గొట్టిపాటి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. అలాగే వలేటివారిపాలెం మండలం కూనిపాలెం గ్రామానికి చెందిన రైతు నాయకుడు తానికొండ రమణయ్య, మాదాల లక్ష్మీనరసింహం కూడా సమావేశంలో పాల్గొని రైతుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

**రైతుల్లో ఆశలు...:** ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు, కొనుగోళ్లపై చేసిన స్పష్టమైన ఆదేశాలతో పొగాకు రైతుల్లో కొత్త ఆశలు చిగురించాయి. గిట్టుబాటు ధర, పారదర్శక కొనుగోళ్లతో ఈ సీజన్‌లో రైతులకు ఉపశమనం లభిస్తుందని రైతు సంఘాల నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్ణయాలు అమలైతే ప్రకాశం జిల్లాతో పాటు రాష్ట్రంలోని వేలాది పొగాకు రైతులకు గణనీయమైన ఊరట లభించే అవకాశం ఉందని వ్యవసాయ రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# కొమరోలులో మరో ఫ్రీజర్ బాక్స్ ఏర్పాటుకు దాతలు సహకరించండి

## దాతలకు దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు లొక్కు శరత్ బాబు విజ్ఞప్తి






**కొమరోలు పెన్ పవర్ జూన్ 18**

కొమరోలు మండలం తో పాటు పరిసర మండలాలలోని ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు మరో ఫ్రీజర్ బాక్స్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు లొక్కు శరత్ బాబు తెలిపారు. మృతి చెందిన వ్యక్తుల మృతదేహాలను చివరిసారి చూపు చూసుకొనే అవకాశం కల్పించేందుకు మృతదేహాలను ఒకటి రెండు రోజులపాటు నిల్వ ఉంచేందుకు వీలుగా పేద నిరుపేదలకు ఉచితంగా ఫ్రీజర్ బాక్స్ కల్పించాలనే ఆలోచనతో గత రెండేళ్ల క్రితం దాతల సహకారంతో దాదాపు లక్ష రూపాయల వ్యయంతో ఫ్రీజర్ బాక్స కొనుగోలు చేసి ప్రజల సౌకర్యార్థం కొమరోలు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఆ మేరకు కొమరోలు మండలం తో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఫ్రీజర్ బాక్స్ ను ఉచితంగా పొందుతూ సద్వినియోగం చేసుకుంటున్నారని ఆయన చెప్పారు. అయితే కొమరోలు మండలంలో గ్రామాలు ఎక్కువగా ఉన్నాయని, అంతేకాక పొరుగు మండలాల ప్రజలు కూడా ఫ్రీజర్ బాక్స్ కోసం ఫోన్లు చేసి వస్తున్నందు వల్ల అందరికీ సకాలంలో ఫ్రీజర్ బాక్స్ ను అందించలేక పోతున్నట్లుగా ఆయన తెలిపారు .అందువల్ల ప్రజల ఇబ్బందులను గుర్తించి కొమరోలులో రెండవ ఫ్రీజర్ బాక్సు్ను ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నామని ఆయన తెలిపారు. ఇందుకు లక్ష రూపాయల వరకు ఖర్చు అవుతుందని ,అందుకు దాతల సహకారం మరో పర్యాయం ఎంతో అవసరం అని ఆయన తెలిపారు. కావున ప్రజల సౌకర్యార్థం రెండవ ఫ్రీజర్ బాక్స్ కొనుగోలు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు వీలుగా దాతలు తమ వంతుగా మరోసారి సహకరించాలని శరత్ బాబు విజ్ఞప్తి చేశారు. తాము త్వరలో దాతలు తెలుసుకొని ఆర్థిక సహాయాన్ని అర్జించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లుగా శరత్ బాబు తెలిపారు.

# ముళ్ళ పొదల్లో మగ శిశువు మృతదేహం

## - విచారణ చేపట్టిన పోలీసులు



**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 18**

ఒంగోలు పట్టణంలోని గాంధీ రోడ్ లోనిఓ పి ఎస్ స్కూల్ ఎదురుగా శివారు ప్రాంతంలో ముళ్ళపదల్లో సుమారుగా మృతి చెందిన ఏడు రోజులు మగ శిశువును ముళ్ళ పొదల్లో పారేయడం జరిగినది. స్థానికులు ఆ శిశువును గమనించి వెంటనే హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ కు సమాచారం ఇవ్వగా వెంటనే విషయాన్ని జిల్లా బాలల సంరక్షణ అధికారి పి దినేష్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన దినేష్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని జిల్లా మహిళా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి పి. నాగమణి తగు సూచన ప్రకారం జిల్లా బాలాల సంక్షేమ కమిటీ,తాలూకా పోలీసులకి, ఎమ్మెస్కే సిబ్బందికి, అంగన్వాడీ కార్యకర్తకి సమాచారం అందించి శిశువును ఎవరు పారవేశారు. అక్రమ సంతానమా, అనారోగ్యంతో మరణించాడా అనే విషయాన్ని విచారించడం జరుగుతుందని తెలిపారు. శిశువుని ఒంగోలు రిమ్స్ హాస్పటల్ కు తరలించి పోస్టుమార్టం అనంతరం పూర్తి వివరాలు తెలుస్తాయని జిల్లా బాలల సంరక్షణ అధికారి దినేష్ కుమార్ తెలియజేశారు. స్థానిక అంగన్వాడీ కార్యకర్త అరుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఒంగోలు తాలూకా ఎస్సై పి.చౌడయ్య కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.

# గ్రామాభివృద్ధికి కార్యచరణ ప్రణాళికలో కీలకం

## ఏపీఎం లక్ష్మీనారాయణ





**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 18**

గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలనతో పాటు మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా గ్రామ సంఘాలు సమర్థవంతంగా పనిచేయాలని ఏపీఎం లక్ష్మీనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని సి ఎస్ పురం డి ఆర్డిఏ కార్యాలయంలో గురువారం ఏఏపీ-2 యాన్యువల్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా గ్రామ సంఘాల వివోఏలు, ఈసీలకు ఏబీఎన్ లక్ష్మీనారాయణ అధ్యక్షతన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన శిక్షణా తరగతుల్లో గ్రామీణ అభివృద్ధికి సంబంధించి పలు కీలక అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, సామాజిక భద్రత, ఆస్తుల సృష్టి, ప్రవర్తనలో మార్పు, సుస్థిర జీవనోపాధులు, సామర్థ్యాల పెంపు వంటి అంశాలపై వివోఏలు, ఈసీలకు వివరంగా శిక్షణ ఇచ్చారు. గ్రామ సంఘాల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరే విధంగా తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అనంతరం ఏపీఎం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గ్రామ సంఘాలు గ్రామీణ కుటుంబాల అభివృద్ధికి వెన్నెముకగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. సంఘాల సభ్యులు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన కలిగి అర్హులైన ప్రతి కుటుంబానికి వాటి ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని సూచించారు శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేసి గ్రామ సంఘాలను మరింత బలోపేతం చేయాలని కోరారు అనంతరం యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా యోగాసనాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిసి లు ఐ మస్తాన్ రెడ్డి, టి కాశయ్య, యం వి నారాయణమ్మ, అకౌంటెంట్ ఎస్ సువార్తమ్మ, యం ఎస్ అధ్యక్షురాలు బి సుబ్బమ్మ, వివోఏలు, గ్రామ సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# నేడు కొనకనమిట్ల మండల సర్వసభ్య సమావేశం

**కొనకనమిట్ల పెన్ పవర్ జూన్ 18**

కొనకనమిట్ల మండల సర్వసభ్య సమావేశం నేడు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఈశ్వరమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షుడు ఎంపీపీ మురళి అధ్యక్షతన ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు,గ్రామాల సమస్యలు, తాగునీరు, విద్యుత్, వ్యవసాయం,విద్య,వైద్య సేవలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశానికి హాజరయ్యే అన్ని శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన సమగ్ర నివేదికలతో హాజరుకావాలని ఎంపీడీఓ సూచించారు. అలాగే ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పాల్గొని మండల అభివృద్ధికి అవసరమైన సూచనలు, ప్రతిపాదనలు చేయాలని కోరారు.

# నేడు గిద్దలూరు నియోజకవర్గ స్థాయి విజయోత్సవ సభ

**అర్ధవీడు, పెన్ పవర్, జూన్ 18**

గిద్దలూరు పట్టణంలోని సీతారామ ఫంక్షన్ హాల్ నందు, కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండేళ్ల సుపరిపాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో గిద్దలూరు నియోజకవర్గ స్థాయి విజయోత్సవ సభ ఘనంగా నిర్వహించబడనుందని అర్ధవీడు మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బండ్లమూడి ఆంజనేయులు యాదవ్ తెలిపారు. శుక్రవారం ఉదయం 9.00 గంటలకు, గిద్దలూరులోని గాంధీబొమ్మ సెంటర్ నుండి సీతారామ కల్యాణ మండపం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించబడుతుందని తెలిపారు. గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందించిన పారదర్శక, ప్రజాకేంద్రిత సుపరిపాలనకు గుర్తింపుగా నిర్వహిస్తున్న ఈ విజయోత్సవ సభను విజయవంతం చేయుటకు నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, భారతీయ జనతా పార్టీల మండల పార్టీ అధ్యక్షులు, డివిజన్ కమిటీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు, వివిధ అనుబంధ కమిటీల సభ్యులు, తెలుగు మహిళ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు, యువత మరియు ప్రజలందరూ భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మనవి చేస్తున్నాము.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com